ప్లాస్టిక్ కేస్
ఇంపోర్టెడ్ రా మెటీరియల్‌తో మన్నికను, నాణ్యతలను, ప్రసిద్ధిగాంచిన ప్లాస్టిక్ కేస్ దమ్మైన రంగులను, అన్ని సైజులలోను ఆంధ్ర దేశంలో ప్రప్రథమముగా తయారు చేయుచున్నామని తెలుపు సంతసించుచున్నాము. మరియు మా ఫ్యాక్టరీలో తయారగు ప్లాస్టిక్ ఆర్టికిల్స్, ప్లాస్టిక్ కేస్ టోకుగాను, చిల్లరగాను లభించును.
విజయా ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్ : : ఏలూరు (ఆంధ్ర)
మా ప్రొడక్ట్స్‌కు వ్యాపారానుభవముగల స్టాకిస్టులు కావలెను

301499
Regd. No. M 1118

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 104

6 పుటలు 7 నయాపైసలు

సోమవారం 15-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS

మహేంద్రా దర్బార్ బత్తి
MAHENDRA DURBAR BATTI
ESTD 1945
మహేంద్ర దర్బార్ బత్తి
INDRA PERFUMERY WORKS
P.B. NO. 23. KOLAR (MYSORE STATE)

చైనానాయకుల ధోరణిపై సోవియట్ రష్యా కొత్త దండయాత్ర

మాస్కో మంతనాలను భగ్నం చేయాలని యత్నిస్తున్నట్లు ఆరోపణ

అణ్వస్త్రయుద్ధప్రమాదం గ్రహించాలని హితవు

సహజీవన పంథావదలబోమని స్పష్టీకరణ

"ఇక రాజీ అసంభవం" పాశ్చాత్యవర్గాల వ్యాఖ్య

మాస్కో, జులై 14:

సిద్ధాంత సంబంధమైన తగాదాలపై ఇక్కడ రహస్యంగా జరుగుతున్న చర్చలలో చైనావారి ధోరణి పరిస్థితిని విషమింపచేస్తూనే ఉందని, అణ్వస్త్రయుద్ధం నివారణ లాంటి ముఖ్యసమస్యలపై చైనావైఖరి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని, సోవియట్ రష్యా నేడు ప్రపంచానికి వెల్లడిచేసింది.

సిద్ధాంత విభేదాలను చైనా, ఉభయ ప్రభుత్వాల సంబంధాల స్థాయికికూడా పరివ్యాప్తం చేసింది. క్రితం మూడేళ్ళలోనూ రష్యాతో చైనా తన వర్తకానికి మూడింట రెండువంతులు తగ్గించివేసిందని కూడా రష్యా బయట పెట్టింది.

సహజీవన విధానాన్నే రష్యా అనుసరిస్తుందని అయితే, అది వర్గ పోరాటానికి ప్రత్యామ్నాయంగా కాదని స్పష్టం చేసింది.

మాస్కో మంతనాల విచ్ఛిత్తికి చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆరోపిస్తూ, రష్యా ప్రచురించిన ఈ లేఖవల్ల ఇక ఉభయదేశాల మధ్య రాజీ సాధనటం అసంభవమని పాశ్చాత్య పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

నెలరోజుల క్రితం చైనాకమ్యూనిస్టుపార్టీ సోవియట్‌పార్టీ కేంద్రనాయకులకు వ్రాసిన లేఖకు ఇది జవాబు. చైనాలేఖను ఇంతవరకు ప్రకటించకుండానే ఇవాళ రష్యా ఇచ్చిన ఈ జవాబు అధికారవార్తాపత్రిక ప్రావ్దాలో 4 పుటలలో "బహిరంగలేఖ" శీర్షికక్రింద ప్రకటింపబడింది.

ప్రస్తుతం చైనా రష్యా ప్రతినిధివర్గాల మధ్య జరుగుతున్న రహస్య సమాలోచనలు ఏమైనవో తెలియదు. ఇవి ఆఖరైనవా అని ప్రావ్దాసంపాదకుని అడగ్గా, "ఏమో నాకు తెలియదని అన్నారు.

ఇవాళ ప్రావ్దా పత్రిక ప్రచురించిన ఈ లేఖలో అణ్వస్త్ర యుద్ధం విషయంలో రష్యా అభిప్రాయాలను వివరిస్తూ, చైనా వైఖరిని నిశితంగా విమర్శించడం జరిగింది.

లేఖలో ఈ అంశాలున్నాయి.

"అణ్వస్త్రయుద్ధం ఫలితాలను గురించి చైనా తక్కువగా అంచనా వేసింది. ఆటంబాంబు కొరకం పురి అంటూ సామ్రాజ్యవాదం వేగంగా సామ్రాజ్యవాదాన్ని తుడుచుట్టేంత ఘోర ప్రమాదం సమస్య అని వాదించింది. అయితే దీన్ని సాధించడమెలా? ఎంత నష్టపడి సాధించగలం అన్నది సంతప్రమాదం గాదటా, ఇది ఎవరికి ప్రమాదం గాదు? అణ్వస్త్ర యుద్ధం ప్రారంభమైనట్లు యితే, మృత్యువాత బడే కోటానుకోట్ల ప్రజల కిది ఆత్రమాదమా? ఈ యుద్ధం ప్రారంభమైన కొలది గంటలలోనే, భూగోళం నుంచి మటుమాయమైపోయే రాజ్యాలకిది అత్రమాదమా?

"యుద్ధంలో కోటానుకోట్ల ప్రజల ప్రాణాలను బలి ఇవ్వవలసిరావచ్చని అనుకోవడం తప్పైన కొందరు చైనా నాయకులు అన్నారు. యుద్ధంలో విజయం చేపట్టిన ప్రజలు, సామ్రాజ్యవాద శిథిలాలపై, ఇప్పటికన్నా త్వరగానూ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్నదానికంటె వెయ్యిరెట్లు ఉన్నతమైనటువంటి నాగరికతను, సముజ్వలమైన భవిష్యత్తును నిర్మించగలరని, చైనా నాయకుల విశ్వాసం. అయితే ప్రపంచ వ్యాప్తమైన అణుంకెట్ యుద్ధం ఫలితంగా ఎటువంటి శిథిలాలు మిగులుతాయి? అనే మేము చైనా కామ్రేడ్‌ను అడుగుతున్నాం.'

"కోటాను కోట్ల ప్రజల మృతికళేబరాలపై వెయ్యిరెట్లు ఉన్నతమైన నూతన నాగరికతను సృష్టించవచ్చునని చైనా అభి

(3 వ పేజీ చూడుడు)

శ్రీ: నెల 9 న గ్రీసు రాజదంపతులు లండన్‌లో బకింగ్‌హామ్ రాజప్రాసాదానికి వెళ్లుతున్నప్పటి దృశ్యం. ముందు బండిలో గ్రీకురాజు పాల్, ఎలిజబెత్ రాణి వున్నారు. రెండవబండిలో గ్రీకురాణి ఫ్రెడరికా, ఎడిన్‌బరో ప్రభువు వున్నారు.

చిట్టగాంగ్‌లో వరదలు

50 మంది మృతి

ఢాకా, జూలై 14 : వరదలవల్ల నిన్న చిట్టగాంగ్‌జిల్లాలో కనీసం 50 మంది మరణించడమో లేక గల్లంతవడమో సంభవించినట్లు తెలియవచ్చింది.

చిట్టగాంగ్‌జిల్లా, ఉత్తర, దక్షిణ సబ్-డివిజన్‌లలో 1493 చదరపుమైళ్ల ప్రాంతం పూర్తిగా మునిగిపోయింది. కొన్నిచోట్ల కుత్తుకబంటిలోతు నీళ్లున్నాయి.

ఉత్తర చిట్టగాంగ్‌లో 620 చ॥మైళ్ళ ప్రాంతము పూర్తిగా జలమయమై పోయింది. 4 గ్రామాలలో కొందరు ప్రజలు చనిపోయినట్లు తెలుస్తున్నది. ఇంకా ధారాపాతంగా వర్షం కురుస్తున్నందున 15 లక్షలమంది ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని వున్నారు.

మాతముర్లీనది పొంగు తగ్గలేదని, కలరా తదితర వ్యాధులు వ్యాపించడముతో పరిస్థితి విషమించినదని, పబ్నాజిల్లాలో ఉత్తరప్రాంతములో, ముఖ్యంగా సెరాజ్‌గంజ్ ప్రాంతంలో చాలా కుటుంబాలవారు పరాక్రయులైనారని, సెరాజ్‌గంజ్ ప్రాంతంలో వరదల పొంగువల్ల చాలా గ్రామాలు దెబ్బతిన్నాయని, సెరాజ్‌గంజ్‌లో యమునానది గట్లనవున్న 250 కుటుంబాలవారు సురక్షితప్రాంతాలకు వెళ్లిపోయారని తెలియవచ్చింది.

బ్రహ్మపుత్రానది గత రెండురోజులుగా పొంగుతూనే వున్నదని, నీటిమట్టము నిన్న ఉదయానికి ప్రమాదస్థాయిని దాటిందని గౌహాతినుండి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి. బ్రహ్మపుత్ర ఉపనదులు, ఇతర కొండవాగులు నదులు కూడా పొంగుతున్నాయని తెలుస్తున్నది.

చైనా మొండివైఖరే చర్చల వైఫల్యానికి మూలకారణం

మాస్కో మంతనాలపై బెల్గ్రేడ్‌లో వ్యాఖ్యలు

బెల్గ్రేడ్, జులై 14:

సిద్ధాంతాలపై చైనా రష్యాలమధ్య జరుగుతున్న చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడిందని, చర్చలు ఫలదాయకమయ్యే సూచనలు ఏమీ కానరావడంలేదని యిక్కడకు చేరిన వార్తలబట్టి తెలుస్తున్నది.

అణుశక్తియుగంలో శాంతియుత సహజీవనం పేరిట పెట్టుబడిదారీ వ్యవస్థతో రాజీకి రష్యనులు ప్రయత్నించడాన్ని చైనా నిశితంగా విమర్శించినందునను, చైనా కమ్యూనిస్టుపార్టీ మాస్కోకు వ్రాసినలేఖపైన పట్టుబడల సహకరించడంను చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు యుగోస్లావియా దినపత్రిక "బోర్బా" తమ మాస్కో విలేఖరి పంపిన వార్తను ప్రచురించింది.

మాస్కో బహిష్కరించిన చెనీయులకు చైనాలో పీఠత్కారమివ్వడం తదుపరి చైనా సోవియట్‌పార్టీపై ఆరోపణలు చెయ్యడం మాస్కోమంతనాలలో విషమ స్థితికి కారణమని యుగోస్లావ్ అధికార వార్తాసంస్థ "టాంజగ్" ప్రకటించింది.

మాస్కోచర్చలు దాదాపు సమాప్తి

మాస్కో, జులై 14 : రష్యా, చైనా కమ్యూనిస్టు పార్టీలచర్చలు ఎట్టి సమాధానం లేకుండా సమాప్తమైపోయినట్లేనని ఒక అభిజ్ఞవర్గం తెలియజేసింది.

కేవలం లాంఛనకోసం ఉభయపక్షాలూ మరొక్కసారి సమావేశం కావచ్చునా, తదుపరి చర్చలకు అప్పుడు తేదీ నిర్ణయంకావచ్చునని కూడా తెలియవచ్చింది.

చైనాపార్టీ లేదానీ సోవియట్‌పార్టీ సమూహం "ప్రావ్దా" ప్రకటించబోయేదో, అంతటితో చర్చలలో ప్రస్తుత ఘట్టం పూరి అవుతుందని సిద్ధాంతాలపై రాజీ కృషి అధికారిత్వా అంతమౌతుందని అంటున్నారు.

శ్రీ మికోయన్‌ను శ్రీ క్రుశ్చేవ్ సంప్రతింపులకై పిలిపించినట్లు తెలుస్తున్నది. చైనా రష్యాచర్చలు విషమ స్థితిలో వున్నప్పుడు ఈ పిలుపువచ్చింది.

మద్రాస్, జులై 14 : జనవిదు త్ రిత్యాయర్లలో నీటిమట్టం పెరిగినందున విద్యుచ్ఛక్తి సరఫరాకోతను తొలగిస్తున్నటు మద్రాస్ ప్రభుత్వ ముఖ్యులు ప్రకటించారు. ఈ తొలగింపు జులై 15 నుండి అమల్లోకి వస్తుంది.

నిర్యుద్ధసంధి: అణ్వస్త్ర పరీక్షల నిషేధం

ఒకేమాటు జరగాలని రష్యావాదం : మాస్కో మంతనాలకు సోవియట్ పరతు

మాస్కో, జులై 13 :

ప్రాచ్య పాశ్చాత్యదేశాలమధ్య నిర్యుద్ధ ఒడంబడిక, పరిమితమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందము "ఏకకాలంలో" సంతకాలు కావాలని సోవియట్ ప్రభుత్వం భావిస్తున్నట్లు రష్యన్ పత్రిక 'సోవెట్ స్కయారోస్సియా' నేడు ప్రకటించింది.

వచ్చేవారం మాస్కోలో ప్రారంభమవుతున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధపు చర్చలపై సోవియట్ ప్రభుత్వపై భరిని విడికిరిస్తూ యీ పత్రిక నేడొక సంపాదకీయం వ్రాసింది.

భూగర్భ పరీక్షలను, పాశ్చాత్యుల ఉత్తర అట్లాంటిక్ కూటమి, టర్కు యూరోపియన్ దేశాల వార్సాకూటమి మధ్య నిర్యుద్ధ ఒడంబడికను మినహాయిస్తూ పరిమితమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడికను ఏర్పాటు చేసుకోవాలని శ్రీ క్రుశ్చేవ్ యీ నెలా రంభంలోచేసిన ప్రతిపాదనలు ఆధారంగా యీ సంపాదకీయం వ్రాయబడ్డది.

థాంట్ ఆశాభావం

టురిన్ (ఇటలీ), జులై 13: మాస్కోలో ప్రారంభం కానున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధపు చర్చలకు యిప్పుడున్న వాతావరణం చాలా అనుకూలంగా ఉన్నదని సమితి కార్యదర్శి యూథాంట్ తెలియజేశారు.

ఆహారపదార్థాలను వృథాచేయకండి అవి కూడా యుద్ధానికి అస్త్రాలే

ఎయిర్ మార్షల్ ఇంజనీర్

మాస్కోపర్యటననుంచి రాక

న్యూఢిల్లీ, జూలై 13 : భారత విమానబలాధిపతి ఎయిర్‌మార్షల్ ఎ. యం. ఇంజనీర్ మాస్కోనుంచి రాత్రి యిక్కడికి తిరిగి వచ్చారు.

సోవియట్ విమానబలాధిపతి మార్షల్ వెర్షినిన్ ఆతిథిగా సోవియట్ యూనియన్‌లో ఆయన పదిరోజులపాటు పర్యటించారు.

ఎయిర్‌మార్షల్ ఇంజనీర్‌తో భార్య, ఇద్దరు ఉద్యోగులు గ్రూప్‌కెప్టెన్ బి. కె. రాయ్, వింగ్ కమాండర్ హెచ్. యల్. కపూర్‌లు గూడా వెళ్లారు. వీరంతా సోవియట్ యూనియన్‌లోని వివిధ శిక్షణ, వైమానికసంస్థలను విమాన కర్మాగారాలను దర్శించారు.

సోవియట్ యూనియన్‌లోని చోటాన్ని వివిధ కోణాలనుంచి వీరు దర్శించగలిగారు. పరిరక్షా లెనిన్‌గ్రాడ్, క్రిమియాలో అర్టెక్ వద్దగల అంతర్జాతీయ యువజన శిబిరాన్ని చూచారు.

తాము వెళ్లినచోటలా ఘనస్వాగతం లభించిందని యీ బృందంలో ఒకరు చెప్పారు.

ఇరాన్‌కు 3 వేల చ॥మైళ్ల పాక్ భూభాగం బదిలీ

పశ్చిమ పాక్ హైకోర్టులో రిట్ దాఖలు

రావల్పిండి, జూలై 14 : బెలూచిస్తాన్‌లోని దాదాపు 3 వేల చదరపుమైళ్ల పాకిస్తాన్ భూభాగాన్ని ఇరాన్‌కు, లేక ఏ ఇతరదేశానికి గానీ పాకిస్తాన్ ప్రభుత్వము వరటావేయటాన్ని ఆపివేయవలసిందిగా కోరుతూ-పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుడు బెలూచిస్తాన్ ప్రతినిధి అయిన శ్రీ అబ్దుల్ బక్వీబలూచ్ మొన్న పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ మంజూర్ ఖాదర్. విచారణ నిమిత్తము ఈ పిటిషన్‌ను రేపు తమముందుంచవలసిందిగా ఆదేశించారు. ఇరాన్-పాకిస్తాన్ సరిహద్దుసంఘం ఆంగీకరించిన కొన్నిప్రాంతాల వరటాను ప్రకటించే నిమిత్తము ఉభయదేశాల ప్రతినిధులు రేపే క్వెట్టాలో సమావేశమవుతున్నారు. 1958 లో కుదుర్చుకున్న ఒప్పందం క్రింద, క్వెట్టా, కలట్ డివిజన్లలోని, సుమారు 10 వేలమంది పాకిస్తానీలున్న ప్రాంతాన్ని పాకిస్తాన్ ఇరాన్‌కు ఛిద్రచేయ దలచినట్లు తెలుస్తున్నది.

అసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజారిటీ సభ్యులు మద్దతు ఆమోదం పొందనిదే ఏలాంటి భూభాగాన్ని ఛిద్రచేయరాదని శ్రీ అబ్దుల్ బక్వీ పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో హక్కుల ప్రతిపాదనను లేవదీశారు కూడా.

మలేషియాపై చర్చలు

మనిలా, జులై 14 : మలేషియా సమస్యనుగురించి జులై 30 న ప్రారంభమవుతున్న అధినాయక సభలో చర్చించవలసిందిగా ఫిలిప్పీన్ అధ్యక్షుడు మకపాగల్, ఇండోనీషియా, మలయా ప్రభుత్వాధినేతలను సూచించారు.

సారాలో విషం

19 మంది మరణం : 34 మంది ఆస్పత్రి ప్రవేశం

కలకత్తా, జులై 14 : బంకూరా పట్టణానికి 12 మైళ్లలోని రంగమతిలో గత శుక్రవారం విషం కలిసిన సారా త్రాగినందున 19 మంది మరణించినట్లు, 34 మందిని ఆస్పత్రికి చేర్చినట్లు అక్కడికి అందిన సమాచారంద్వారా తెలుస్తోంది. రంగమతిలోని కేంద్ర సారా దుకాణంలో త్రాగినవెంటనే చుట్టుపట్ల గ్రామాలకు చెందిన వైద్యానికి స్పృహ తప్పినట్లయింది. వైద్యసహాయం సమకూరేలోపల 19 మంది మరణించినట్లు తెలుస్తోంది. మిగిలిన 54 మందిని బంకూరా ఆస్పత్రికి చేర్చారు. సారా దుకాణందారునిపై ఇరత సిబ్బందిని పోలీసులు అరెస్టుచేశారు.

డిటెన్యూల విషయంతో చర్య వాయిదా

యు. పి. ప్రభుత్వం నిర్ణయం

లక్నో, జూలై 14 : అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు ప్రకారం నిరుపరకాబడిన నలుగురు తప్ప, దేశరక్షణ నియమావళి క్రింద అరెస్టుకాబడిన అందరి కేసులపై విషయంలో-హైకోర్టు ఫుల్ బెంచి తీర్పు ఇచ్చేవరకు చర్యతీసుకోవడాన్ని వాయిదా వేసుకునేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము దేశరక్షణ నియమావళి 30 నిబంధన క్రింద యింకా 18 మందిని నిర్బంధములో వుంచింది.

అలహాబాద్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలును దాఖలుచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వము ఢిల్లీలోని తమ న్యాయవాదులను కోరనట్లు తెలిసింది.

ఆర్. కె. నెహ్రూ

బెల్గ్రేడ్, జులై 14 : భారత విదేశాంగ వ్యవహారశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ మూడురోజుల పాటు యుగోస్లావియాలో గడిపేందుకు జులై 20 వ ఇక్కడికి వస్తున్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలను, భారత యుగోస్లావియా సంబంధాలను గురించి, శ్రీ నెహ్రూ యుగోస్లావియా అగ్రనాయకులతో సంప్రదింపులు జరుపుతారు.

బెంగాల్‌లో కమ్యూనిస్టు విద్రోహ కలాపాలు

ప్రదేశ్ కాంగ్రెస్ తీవ్ర ఆందోళన : మోసపోవద్దని ప్రజలకు హెచ్చరిక

కలకత్తా, జులై 14 : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో చైనాకు అనుకూలురైన కమ్యూనిస్టులు, కొంతకాలంగా జాతి విద్రోహ కార్యకలాపాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న తీవ్ర ఆందోళన వ్యక్తపరచింది.

కార్యవర్గం ఈసందర్భంగా ఆమోదించిన తీర్మానంలో ఇలా ఉంది.

"ఇటీవల చైనా సైన్యాలు మళ్లీ భారతీయ ఉత్తర సరిహద్దులో కేంద్రీకరించిన సమయంలోనే, రాష్ట్రంలోని చైనా అనుకూలురైన కమ్యూనిస్టులు తమ విద్రోహ కార్యకలాపాలను తీవ్రంచేయడం దేశానికి ఉపద్రవం తెచ్చేట్లుగా ఉంది."

"ప్రజాభిప్రాయం తమకు అనుకూలంగా లేదనుకున్నచోట; ఈకమ్యూనిస్టులు శాంతివాదంలోకి వెళ్లారు. చైనాసైన్యాలు, లోగడ ఆకస్మికంగా ఉపసంహృత మవడంతో తప్పు అరెస్టు తప్పదని వారీవిధివేశారు." దేశభద్రతకు హానికలిగించే కార్యకలాపాలను వారు చాలించి దాఖలా ఏమీలేదు. ఇప్పుడీ కార్యకలాపాలను మళ్లీ ఉధృతంచేశారు. ప్రజాభిప్రాయం తమకు వ్యతిరేకంగా ఉన్నదీరు బాహాటంగానే చైనాకు అనుకూల ప్రచారం సాగిస్తున్నారని, తీవ్రమైనటువంటి మాటలకు మోసపోవద్దని, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ప్రజలను హెచ్చరిస్తోంది.

నర్మదా నదిలో పడవమునక

ఇద్దరుస్త్రీల మృతి: 6 మంది గల్లంతు

నూంత్, జూలై 14: మెర్గాప్ గ్రామ సమీపంలో నర్మదానదిలో మొన్నరాత్రి ఒక పడవ తలక్రిందులై మునిగిపోయిన ఫలితంగా ఇద్దరు స్త్రీలు మునిగిపోయారు మరో 6 మంది జాడ తెలియలేదు

ఈ దుస్సంఘటన బ్రోచ్‌కి పశ్చిమంగా 16 మైళ్ల దూరంలో సంభవించినది. చనిపోయిన ఇద్దరు స్త్రీలు శవాలు, మునిగిపోయిన పడవ కనిపించాయని పోలీసులు తెల్పారు.

పడవలోని వారు గడ్డి కోసుకోవడానికి 'అలియా' అనే లంకకుపోతూండగా పడవ తలక్రిందులై మునిగిపోయింది. గల్లంతైన వారికోసం వెతకడంలో సహాయపడేందుకు బ్రోచ్‌నుండి పోలీసు బృందము ప్రమాదం సంభవించిన చోటికి హుటాహుటిని వెళ్లింది.

భూర్దుల తిరుగుబాటు

ప్రతిఘటన నిర్మూలించి సట్లు ప్రభుత్వ ప్రకటన

బెల్గ్రేడ్, జులై 14 : కిరుక్‌లోని కిరీర్ రంగంలో భూర్దుల ప్రతిఘటన ను నిర్మూలించినట్లు ప్రభుత్వసైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

శత్రువులు పూర్తిగా పరాజయం పొందారని ఛీకాహూరులై జట్టు జట్టుగా ఇరాన్‌దేశపు పారిపోతున్నారని, తిరుగుబాటు నాయకుడు బ్రజాని తమ కదలికలను దుర్గం గావించుకున్న ఈ స్థావరం నుండిపోవడం విశేషమని ఈ ప్రకటన పేర్కొన్నది.

పాశ్చాత్యుల వైమానిక రక్షణ పథకానికి భారత్ ఆమోదం

న్యూయార్క్, జులై 14 : భారత్‌పై చైనా విమానాదాడికి దిగేపక్షంలో విమాన రక్షణ సమకూర్చేందుకై పాశ్చాత్యరాజ్యాలు రూపొందించిన పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించినట్లు "న్యూయార్క్ టైమ్స్" నిన్న పుదయం ప్రకటించింది.

గతవారం లడాఖ్‌లోనే భారత ప్రభుత్వానికి అందజేసిన ఆ పథకంలో రాడార్ నిరీక్షణగురించి భారతనుంచి ఎనిమిదేళ్ల ఇరత యంత్రాలగురించి భారత వైమానిక దళవారికి తెల్పే నిమిత్తం వారితో పాశ్చాత్యరాజ్యాల వారు కలసి పనిచెయ్యడానికి సిద్ధం చూపుతుంది.

సమష్టి ప్రదర్శనలో పాల్గొనేందుకై సంచార రాడార్ సామగ్రికల అమెరికా విమానాల స్క్వాడ్రన్ ఒక్కటైనా ఆకస్మికాలలో భారతదేశం రావచ్చునని న్యూఢిల్లీ నుంచి వచ్చిన వార్తను "న్యూయార్క్ టైమ్స్" ప్రచురించింది.

బ్రిటిష్, అస్ట్రేలియన్, కెనెడియన్ విమానాలు కూడా ఇందు నిమిత్తమే వచ్చేయక్షణ భారత్ రాగలవని తెలుస్తున్నది.

ఉత్తర సరిహద్దులోని కీలక పాంతాలలో విమానాశ్రయాల నిర్మాణానికి, భారత ఉత్తర నగరాలలోని విమానాశ్రయాలను విస్తృతపరచి రాడార్ నిర్మాణానికి శాశ్వత పద్ధతులపై నెలకొల్పేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు "న్యూయార్క్ టైమ్స్" ప్రకటించింది. ఇందుకు అమెరికా సాధన సామగ్రి సమకూర్చేస్తుంది. బ్రిటిష్ అమెరికన్ ప్రవీణులు భారతీయులకు వాటి వినియోగంలో శిక్షణ నిస్తారు. పాశ్చాత్యరాజ్యాలు మా నాలమ శాశ్వతంగా భారత్‌లో వుంచే సీలుకాని, అమెరికా దళాలను భారత్‌లో దించే ఏర్పాటు కాని లేదట.

పాశ్చాత్య రాజ్యాల పథకాన్ని ఆమోదించినట్లు భారత్ ప్రభుత్వం వచ్చేవారంలో ప్రకటించ వచ్చునని తెలుస్తున్నది.

సిరియాలో రాజకీయ ప్రతిష్టంభనకు స్వస్తి

రక్షణ మంత్రి హారిరీ పారిస్‌లో దౌత్యోద్యోగిగా నియామకం

పారిస్, జులై 9: బీరూట్ వార్తల ప్రకారం, సిరియన్ రక్షణమంత్రిగాను, సైన్యాధిపతిగాను, పదవీచ్యుతుడై, అజ్ఞాతంగా దాగుంటున్న కేంద్ర జనరల్ జియాదుల్ హారిరీ, విమానంలో నేటిక్కడికి చేరుకున్నారు.

సిరియన్ ప్రతినిధి శ్రీ నజీమ్ కొద్దామీ విన్న యిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, జనరల్ హారిరీ 'సుస్థిరంగా ఉంటూ సెలవుమీద' పారిస్‌కు వచ్చినట్లు తెలియజేశారు. ఆయనను పదచ్యుతుణ్ణి చేసిన సమాచారమేదీ తనకు అందలేదనీ, బూ విషయమై తానింకేమీ చెప్పలేననీ శ్రీ కొద్దామీ తెలిపారు.

ఆర్మీ విమానాశ్రయంవద్ద దిగిన యీ జనరల్‌తో మాట్లాడటానికి విలేకరులను అనుమతించలేదు.

జనరల్ హారిరీ పారిస్‌కు వెళ్లటాన్నిబట్టి సిరియాలో అధికారంకోసం బాతిస్టులకు బాతిస్టేతరులకుమధ్య జరుగుతున్న పోరాటం మూలంగా ఏర్పడ్డ రాజకీయప్రతిష్టంభన యింతటితో కనీసం తాత్కాలికంగానైనా, సమాప్తమైనట్లు భావించవచ్చునని కైరోలోని అరబ్‌వర్గాలవారు తెలియజేశారు.

జనరల్ హారిరీ పారిస్‌లోని సిరియన్ రాయబార కార్యాలయంలో నియమించబడినట్లు కైరోకు అందిన ఒక వార్త వెల్లడించింది.

జనరల్ హారిరీ పదభ్రష్టుడై అజ్ఞాతంగా ఉంటున్నారని బేరూట్ వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సెకండరీ విద్యావిధానం

అమలుపరిచి తీరుతామని శ్రీ మాలి వెల్లడి

గౌహాతి, జులై 7: ఎలిమెంటరీ పరీక్షలను ఎదుర్కొనవలసి వచ్చిన కొత్త సెకండరీ విద్యా విధానాన్ని అమలుపరచి తీరతామే కాని విడనాడేదిలేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె. శ్రీమాలి నేటిక్కడ విశదపరిచారు.

ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఎంతో ఆలోచించి క్రమపద్ధతిలో ఆ పథకాన్ని తయారుచేశారని, అంచేత తిరోగమనమంటూ ఎన్నటికీ వుండరాని విశదపరిచారు. కొత్త విధానం అమలులో ఆరంభంలో కొన్ని చిక్కులు ఏర్పడి వుండవచ్చునని, పథకం విఫలమైన సూచనలు లేనేలేవని ఎక్కాణించారు.

'ఏ దేశంలోనూ పదేళ్ళలో సెకండరీ విద్య 'పూర్తి కాదు. పూర్వ కాలపు దశవర్షాలకు తిరోగమించడంకంటె ద్వాదశవర్ష విద్యకే ఏమైనాసరే పురోగమించడం మేలు' అని ఆయన నక్కాణించారు.

మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యావిధానాన్ని సంస్కరించుకొంటూపోవాలని, ఆరంభపు ఇబ్బందులతో నిరుత్సాహపడరాదని పెర్కొన్నారు.

అర్హులైన ఉపాధ్యాయులను ఇతర సాంకేతికసిబ్బందిని తయారుచేసేందుకై భువనేశ్వర్, అజ్మీర్, భోపాల్, మైసూర్‌లలో మండల ఉపాధ్యాయశిక్షణ కళాశాలలు ప్రారంభించామని, విజ్ఞానికి వృత్తి కళాశాలలని అన్నారు.

తృతీయ ప్రణాళికలో 6–11 సంవత్సరాలమధ్య వయసుకల బాలబాలికలందరికీ నిర్బంధవిద్య వుండడం ప్రభుత్వం అభిమతమన్నారు. ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను ఆశించిన లక్ష్యాలను అధిగమించామన్నారు.

దేశంలో ఏర్పడిన ఆత్యవసర పరిస్థితి విద్యా వ్యాప్తికి ప్రతిబంధకం కారాదని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు (సభాని వ్యయంగా ఉత్తరాలు వ్రాసినట్లు డాక్టర్ శ్రీ మాలి తెలియజేశారు.

తృతీయ, చతుర్థ ప్రణాళికాకాలంలో మహిళా విద్యావ్యాప్తికి ఇతోధికంగా కృషి జరుగవేగలదని డా॥ శ్రీ మాలి హామీ యిచ్చారు.

ప్రతిపక్షాలమధ్య ఐక్యత లేకున్నా ఏకీభావంసాధ్యం

స్వతంత్రపార్టీ కార్యదర్శి సలహా

మద్రాసు జులై 14: పార్లమెంటులోని ప్రతిపక్షాల మధ్య కార్యక్రమం విషయంలో ఐకమత్యం సాధ్యంకాకపోయినా నిర్దుష్టమైన సమస్యలతో ఏకీభావము సాధ్యమేనని స్వతంత్రపార్టీప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసానీ నిన్న సాయంత్రం చెప్పారు.

తమను అభినందించుటకు గోఖలే హాల్లో జరిగిన సభలో మాట్లాడుతూ రాజకోట్, అజ్మీరా, ఫరూకాబాద్ ఎన్నికలలో చూపించిన ఐకమత్యము జాతీయస్థాయిలో ప్రదర్శిస్తే కాంగ్రెసుపార్టీ తప్పకోక తప్పదని శ్రీ మసానీ అన్నారు. రాజకోట్ ఎన్నిక ఫలితము కాంగ్రెసుకు శ్రీ ముఖంలాంటిదని చెప్పారు.

శ్రీ రాజగోపాలాచారి మాట్లాడుతూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి దేశాన్ని నాశనంచేయుటకు చేయగలిగిందంతా చేస్తున్నారని అన్నారు.

"ఆయనను, ఆయన బడ్జట్‌ను కట్టకట్టి ప్రధానమంత్రి పారవేస్తే దేశానికి క్షేమం చేసిన వారవుతారు. ఉపఎన్నికల ఫలితాలవల్ల ప్రభుత్వములో మార్పు రాకపోవచ్చు. అయితే అని ప్రజాభిప్రాయంలో వస్తున్న మార్పులను సూచిస్తాయి. ప్రజలలో కాంగ్రెసు ఆంటే ఇంత అసహ్యంవున్నా ఇంకా వారు గెలుస్తూ వుండటము ఆశ్చర్యంగావుంది. కాంగ్రెస్ ఎన్నిళ్లో అధికారాన్ని ఎల్లా దుర్వినియోగము చేస్తున్నదో రహస్య పోలీసుల దర్యాప్తులో మాత్రమే తేలగలదు" అని రాజాజీ అన్నారు.

కాంగ్రెసు పరిపాలనవల్ల అసంతృప్తిధోరణి పెరగుదల, వర్ణనియంత్రణ వుత్పన్నమవుతుంది, నిర్బంధ డిపాజిట్ పథకము, దేశరక్షణవల్ల నిర్బంధము రాజకోటలో తమ విజయానికి కారణాలని శ్రీ మసానీ చెప్పారు.

ప్రజలవద్దనే వేరకు అధికారం వదలనని నెహ్రూ అంటున్నారని, తమ అభిప్రాయాన్ని వెల్లడించవలసిన సమయం ప్రజలకువచ్చిందని శ్రీ మసానీ అన్నారు.

శ్రీ యన్. జి. రంగా మాట్లాడుతూ 1940–46 మధ్య బ్రిటిష్‌ప్రభుత్వము అంటే ఎంత ద్వేషమువుందో ఈనాడు ప్రజలకు కాంగ్రెస్‌అంటే ద్వేషమువుందనవని, అయితే బ్రిటిష్‌వారు ప్రజాభిప్రాయం గమనించి వెళ్లిపోయారని, కాంగ్రెసుమాత్రం తిష్టవేసుకొని కూర్చున్నదని అన్నారు.

శ్రీ పి.టి. రాజన్ కేంద్రంనుంచి కాంగ్రెసును తొలగిస్తే తప్ప పరిపాలన మారదని అన్నారు.

హిమాపురం యువరాజా శ్రీ రామారావు రాజకోట్‌లో శ్రీ మసానీ విజయం ప్రజలలో మార్పులకు సూచిక అని అన్నారు.

శ్రీ ఎస్. నారాయణస్వామి, శ్రీరత్నస్వామి కూడా మాట్లాడారు.

సింగపూరు దీవిలో ఖైదీల తిరుగుబాటు

బ్రిటిష్ సేనానితో సహా ముగ్గురి హత్య

సింగపూరు, జులై 12: పులావ్ సెనాంగ్ సెనాల్ దీవిలో దొమ్మీకి దిగిన 350 మంది ఖైదీలు ఒక బ్రిటిష్‌సేనానితోసహా ముగ్గురిని దారుణంగా చంపివేశారు. 29 మంది వార్డర్లను గాయపరచారు, 22 మంది ఖైదీలు లాంచేలతో ఎక్కి దగ్గరలోవున్న ఇండోనీషియన్ దీవిలోకి పారిపోయారు. ఈ దొమ్మీ జరిగిన దీవి సింగపూరు హార్బరుకు 12 మైళ్లలో వున్నది. ఈ ఖైదీలంతా రహస్యసంఘం సభ్యులే.

బ్రిటిష్‌సేనాని డి.ఎస్.డట్టన్ కత్తులతో పొడిచి తోటపనిముట్లతో గ్రుద్దు పెరికివేశారు, ఒక చైనీస్‌వార్డరు, ఒక మలయన్ వార్డరు, కూడా వధించబడ్డారు. ఒకలాంచిలో పారిపోతున్న 8 మంది ఖైదీలను కన్నమ్ము జరిపారులు వెంటాడి పట్టుకున్నారు.

ఖైదీలను వారి గదులనుంచి తోటపనికి తీసుకుపోతుండగా హఠాత్తుగా వారిలో పెద్ద గుంపు నిరాయుధులయిన వార్డర్లపై దూకింది వార్డర్లు తక్కువుపడుగుబిల్లో మందుగుండులో పడివున్నారు. ఆత్మరక్షణంకుని ఆ గుంపు ప్రధాన కార్యాలయానికి పరుగెత్తి, కోవల చొరబడి డట్టన్‌ను హత్యచేసి ఆయన ఆటోమేటిక్ పిస్టలు, పిస్టల్ పర్స్‌ను తీసుకొని ఆయన ఆటోమేటిక్ పిస్టలు, పిస్టల్ పర్స్‌ను తీసుకొని ఆయన దారుణంగా గాయపరచింది. డట్టన్ హత్య చాలా దారుణంగా జరిగింది. పనిముట్లను మెదడులోకల్లా గ్రుచ్చారు. విలిల్లాడుతుండగా పక్షవాయిత చిన్న పనిముట్లను కళ్ళలోకి గ్రుచ్చి కనుగ్రుడ్లను పెరికివేశారు.

సింగపూరు తన్నిధాని బ్రిటిష్-చిన్-బి నిన్న అభిషేకించినప్పుడు మాట్లాడుతూ "గొడలేని కైదులు, తుపాకులులేని రక్షక భటులు" అన్న మాత్రానికి ఈ సంఘటన పెద్దదెబ్బ కొట్టిందన్నారు. హైకోర్టు జడ్జి ఇక దర్యాప్తుచేస్తారని ప్రస్తుతం పోలీసు దర్యాప్తు సాగుతోందని అన్నారు.

స్వర్ణకారులకు మైసూరు ప్రభుత్వసహాయం

బెంగుళూరు, జులై 13: నిరుద్యోగులైన స్వర్ణకారులపిల్లలకు ఈ ఏడాది స్కాలర్‌షిప్‌లు ఇచ్చేనిమిత్తము మైసూరుప్రభుత్వము రు 1.25 లక్షలు కేటాయించింది. క్రాఫ్ట్స్‌మెన్ శిక్షణసంస్థలో స్వర్ణకారుల పిల్లలకు ప్రాధాన్యమివ్వబడును. స్వర్ణకారుల సహకార నిమిత్తము మైసూరుప్రభుత్వము, నేతబట్టాలు మంత్రి నిధినుండి రు 25 వేలు తీసుకున్నది. ఇంతవరకు ఇక్కడున్న రాష్ట్రకేంద్ర ప్రభుత్వపరిశ్రమలలో కి 253 మంది స్వర్ణకారులను తీసుకోవడమైనది. రాష్ట్రం మొత్తం మీద ఉద్యోగసాధక కేంద్రాలలో 3611 మంది తమపేర్లను నమోదుచేయించుకున్నారు. ఉద్యోగాలు ఇచ్చేవిషయంలో నిరుద్యోగులైన స్వర్ణకారులకు సాధ్యమైనంతవరకు ప్రాధాన్యత ఇచ్చి సహాయము చేయవలసిందిగా మున్సిపల్, సాంఘిక సంస్థలను రాష్ట్రప్రభుత్వము కోరింది. వ్యవసాయం చేసుకునే నిమిత్తము భూములు కోరుతూ స్వర్ణకారులు పెట్టుకునే దరఖాస్తులను సానుభూతితో పరిశీలించవలసిందని రాష్ట్రప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

స్వర్ణకారుల పునరావాసం నిమిత్తము కేంద్రప్రభుత్వం మైసూరు రాష్ట్రానికి రు 15 లక్షలు కేటాయించింది.

ఔషధోత్పత్తి కార్యక్రమంలో స్వతస్సిద్ధ పరిశోధన ముఖ్యం

దక్షిణాది ఫార్మస్యూటికల్ సంఘ ప్రారంభోత్సవంలో మద్రాస్ మంత్రుల ఉద్బోధ

మదరాసు, జులై 14: ఆహార, ఔషధాల విషయంలో దేశాన్ని స్వయంపోషకం చేయవలసిన అవసరాన్ని గురించి, కేవలం పాశ్చాత్య ఔషధాలు, ఔషధోత్పత్తి సూత్రాల మీదనే ఆధారపడకుండా భారతదేశం స్వతస్సిద్ధమైన పరిశోధనలు సాగించి ప్రాణాల్ని రక్షించగల నూతన ఔషధ సూత్రాలను రూపొందించవలసిన అవశ్యకతను గురించి మదరాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజు, పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం, నిన్న సాయంత్రం యిక్కడి ఆరోకా హోటలువద్ద ఔషధాలు, రసాయనిక పదార్థాలు, తత్సంబంధమయిన యితర ఉత్పత్తిదారుల దక్షిణాది సంఘ ప్రారంభోత్సవ సభలో నొక్కి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజు ఈ సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ, వివిధ రకాల జాడ్యాలకు మంచి మందులు తయారు కావాలని విజ్ఞప్తి చేశారు. మందులయొక్క సామర్థ్యం సంగతి యెట్లా వున్నా అవి రోగాన్ని ఉద్ధృతం చేయకుండా వుండటం అవసరమని ముఖ్యమంత్రి ఛలోక్తిగా అన్నారు. ఉత్పత్తిదారులు పరిశుద్ధమైన ఔషధాలను తయారు చేయాలన్నారు.

సంఘం అధ్యక్షుడు విల్‌ఫ్రెడ్ పెరీరా మొదట్లో మాట్లాడుతూ దక్షిణాది ఔషధ ఉత్పత్తిదారులు, మందులు తయారీలో ఆత్యున్నత ప్రమాణాలను సాధించాలనే ఆశయంతో యిట్లా సంఘటితం కావటం యిదే ప్రథమమన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ జి. కృష్ణమూర్తి నివేదిక సమర్పిస్తూ మదరాస్ ఔషధ రసాయనిక పరిశ్రమ శైశవదశలో ఉన్నదనీ, రాష్ట్రంలో సుమారు 211 మంది ఉత్పత్తిదారులు ఉన్నారనీ ఎంతో రంగంలో బాగా అభివృద్ధిచెందిన మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతో పోలిస్తే యిది చాలా స్వల్పమనీ తెలియజేశారు.

ఔషధోత్పత్తిదారుల చిక్కులను వివరిస్తూ, ఉత్పత్తి ఖర్చు పెరుగుదల, ముడిసరుకులను బొంబాయి, కలకత్తా నుంచి హెచ్చువ్యయంతో తెప్పించుకొనవలసి రావటం, ఔషధోత్పత్తి సిబ్బందికి శిక్షణ సదుపాయాలు లేకపోవటం, సుశిక్షితులైన ఫార్మసిస్టులు (ఔషధోత్పత్తి నిపుణులు) తగినంతమంది లభ్యంకాకపోవటం, కొత్తమంకలు, మొదలైన యిబ్బందులను కార్యదర్శి తన నివేదికలో ప్రస్తావించారు.

ఈ చిక్కులను తొలగించటానికి ప్రభుత్వం, సలహాసంఘాలను ఏర్పాటుచేయాలనీ, యీ పరిశ్రమను ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక వాడను నెలకొల్పాలనీ ఆయనసూచించారు.

నకిలీమందులను పట్టుకోటానికిగాను ఎంతో శ్రద్ధగా పర్యవేక్షణ సాగుతున్నదని ఛాయా సమావేశానికి అధ్యక్షత వహించిన ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం చెప్పారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్ మాట్లాడుతూ యీ సంఘంవారు తగు ప్రతిపాదనలు సమర్పించే పక్షంలో అంబర్టూర్ పారిశ్రామిక వాడలో తగు స్థలాన్ని కేటాయించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మన డాక్టర్లు రసాయనిక పట్టభద్రులు, ఫార్మసిస్టులు, స్వతస్సిద్ధమైన పరిశోధనకు పూనుకొని దేశానికి అవసరమైన ఉత్తమఔషధోత్పత్తి సూత్రాలను (ఫార్ములా) రూపొందించాలని ఆయన ఉద్బోధించారు.

మదరాస్ వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ మిస్ వి. బి. మారికార్, మైసూర్‌లోమారిరి, పమస్మి పరిశోధనా శాలను ఏర్పాటుచేసుకొనవలసినదిగా సలహా యిచ్చారు.

కైవేలి లిగ్నైట్ కర్మాగారం పనిప్రారంభించినప్పుడు కార్బాలిక్ ఆసిడ్‌లాంటి కొన్ని ప్రాథమిక రసాయనిక పదార్థాలు తయారు కాగలవన్నారు.

శ్రీ ఆర్. గణేశన్ ప్రసంగించినమీదట శ్రీ కాశీనాథ్ శ్రీ జజోదియా వందన సమర్పణతో సమావేశం ఆఖరైంది.

కేంద్రప్రభుత్వంపై పి. ఎస్. పి. అవిశ్వాసం

ఆగస్టులోపార్టీ కార్యవర్గంలో చర్చ

న్యూఢిల్లీ, జులై 9: ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఆగస్టు 11నుం. మూడు రోజులుపాటుఇక్కడసమావేశమౌతుంది.

ఈ సందర్భంలో వీరు కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్నిగూర్చి పార్లమెంటు ముందు ప్రదర్శనలు జరపడాన్నిగూర్చి, భోపాల్ మహాసభ నిర్ణయాం అమలుకు గురించి చర్చిస్తారు.

కేంద్రప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని భోపాల్‌లో జరిగిన ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ తీర్మానించి వుంది.

ఎవులకు పౌర సన్మానాలు

ఒంగోలు సభలో శ్రీ విశ్వనాథ వ్యాఖ్య

ఒంగోలు, జులై 8: కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి ఒంగోలు పురపాలక సంఘ ఆధ్వర్యాన, సి. వి. ఆర్. మున్సిపల్ హైస్కూలులో పౌర సన్మానం జరిగింది. శ్రీయుతులు వరదా నారాయణరావు (పురపాలక సంఘాధ్యక్షులు) గుంటూరు శేషేంద్రశర్మ (మున్సిపల్ కమీషనరు) మున్నగువారు కవి సమ్రాట్‌కు పూర్ణకుంభముతో స్వాగతం చెప్పారు: బొమ్మరాజు "సిస్టర్స్" ప్రార్థనతో సభ ప్రారంభమైనది. చేర్మెను నారాయణరావుగారు, సత్యనారాయణగారినిపుష్పమాల లంకృతుల్ని చేసి, చందన తాంబూలములు నిచ్చి, కాశ్మీరు శాలువతో అలంకరించారు. తర్వాత పురపాలక సంఘం తరపున సన్మానపత్రము చదివారు. పలు సంస్థల తరపున శాలువలు, సన్మాన పత్రములు సమర్పించారు. ఒంగోలు న్యాయవాద సంఘము, సి. యస్. ఆర్. శర్మ కళాశాల, హిందీ ప్రేమి మండలి, బంగారు వర్తక సంఘము వారు, భారతీయ నాట్య మండలి, క్లాల్ మర్చంటైల్ ఆసోసియేషను, మున్సిపల్ ఆఫీసు సిబ్బంది, ఒంగోలు మర్చంటైల్ ఆసోసియేషను, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సంఘము, మున్సిపల్ హైస్కూలు, సి. వి. ఆర్. మున్సిపల్ సెకండరీ స్కూలు సన్మానంలో పాల్గొన్నారు. మున్సిపల్ హైస్కూల్లు ఉపాధ్యాయ సంఘముల వారు 116/- ఇచ్చి సత్కరించారు.

శ్రీ సత్యనారాయణగారి కవితా ప్రతిభను పేర్కొనుము, వారొనరించిన సాహితీ సేవను ప్రశంసించుము, సన్మాన పత్రములో ఎలు విధముగా పేర్కొనబడినవి.

శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు (మునిసిపల్ కమీషనరు) తాము శ్రీ సత్యనారాయణగారిమీద వ్రాసిన ప్రశంసా పద్యాలు చదివారు. శ్రీ యం. వి. యస్. శర్మ (స్థానిక కళాశాల అధ్యక్షోన్నతులు) కూడా శ్రీ విశ్వనాథ వారిమీద వ్రాసిన పద్యాలు చదివారు. కవి సమ్రాట్, తమకుజరిపిన పౌర సన్మానానికి సమాధానంగా ఆశువుగాకొన్నిపద్యాలనుచెప్పారు తర్వాతనభలోనున్నముగ్గురున్నుక్తులను తామాగా సత్కరించారు. ప్రథమలు స్వామి శివశంకరులు, ఈ స్థానంలో సభలో గౌరవించతగిన వ్యక్తి వీరాకరేనన్నారు. తర్వాత. తమకుకూటి ఆకరేనన్‌చేసిన క్రమ ఆవే త్రవైద్యులు

క్రీడారంగం

బెల్జియం టెన్నిస్ సెమీఫైనల్లో కృష్ణన్ : బాండ్‌పై విజయం

ప్రధాన జరిచే ముఖర్జీ ఓటమి

ఆంట్వెర్ప్ (బెల్జియం) జులై 13: భారత మేటి ఆటగాడు డబ్ల్యు. బాండ్‌ను 6–0, 6–0 గేములతో ఓడించి ఆంట్వెర్ప్ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటు సెమి ఫైనల్సు చేరుకొన్నారు.

నేడు జరిగిన ఇంకొక క్వార్టర్ ఫైనలు [illegible] ఆటగాడు జె. ముఖర్జీపై [illegible] ఎస్. ప్రభాంజలి 6–4, 3–6, 6–2 గేములతో ఓడించారు.

మెక్సికోపై యుగోస్లావ్ ఆటగాని విజయం

బాస్టాడ్, జులై 13: విండ్సర్ టాంపియన్ ఫర్ మెక్సికో (అమెరికా) యుగోస్లేవియా అగ్ర క్రీడాకారుడు బోరా జావనోవిక్ 6–4, 3–6, 7–5, 6–3 గేములతో వోడించి స్వీడన్ అంతర్జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్స్ ఫైనలులో అడుగుపెట్టారు.

హార్డ్‌కోర్టుపై జరుగుతున్న ఈటోర్నమెంటులో రెండవ సెమిఫైనలులో లుండ్ క్విస్ట్ (స్వీడన్) స్మిత్ (స్వీడన్) 6–2, 6–1, 6–4 గేములతో విజయం సాధించారు.

సెమిఫైనలులో ఎమ్. ఐ. జి.

మద్రాస్ ఫుట్‌బాల్ :

మద్రాసు, జూలై 13: నేడిక్కడ ఎం. ఎఫ్. ఐ. షీల్డ్ (ఫుట్‌బాల్) టోర్నమెంటులో ఎం. ఐ. జి. (బెంగుళూరు) ఎం. ఆర్. సి. వి (వెల్లింగ్టన్) ఒకే ఒక గోలుతో వోడించి సెమిఫైనల్సులో ఐ. సి. ఎఫ్. తో పోటీచేసే అర్హత సంపాదించుకొన్నది.

పైరెండు జట్లు లోగడ మూడు సర్వాయాలు పోటీ చేసి వేర్వేరు కారణాలవల్ల అంతిమ విజయం చేబట్టలేకపోయినవి.

జబల్‌పూర్‌లో జాతీయ స్త్రీల హాకీ పోటీలు

జబల్‌పూర్, జులై 13: స్త్రీల జాతీయ హాకీ పోటీలు నవంబర్‌లో యిచ్చట జరుగుతవి. దాదాపు 16 టీములు ఈ పోటీలో పాల్గొనవచ్చునని ఆశిస్తున్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు : ఉ: 8; మ: 1-30; సా: 6; రా: 9.]

మంగళవారం, జూలై 16

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 వనితాలోకం 7-20 హిందూస్థానీ సంగీతశిక్షణ 7-30 భక్తిసంగీత 7-45 రవిశంకర్‌సితార్ వదన 8-15 విజయవాడ వలె 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము (తతీకారం నాటిక 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 నాట్యగోష్ఠి విజయవిద్యార్థులు 1-40 హిందీ 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 సుగమసంగీత 6-30 నగరవాణి నగర శోతలకు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రేడియో వార్తావాహిని 8 శ్రోతలు కోరినపాటలు 8-30 వయోలిన్ విలయవిద్వాంసుడు 8-55 నేటి ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడనుండి రిలే) 10-00 మీరా భిద్వాద్కర్ ఖయాల్ 10-35 వాతావరణ మార్చన జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 వయోలిన్ విలయవిద్వాంసుడు 12-30 ఎ వలె 2-00 వాతావరణ మార్చన గ్రాతకదంబం 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే) 7-45 ఎ వలె 9-15 భారత దేశం చైనాభూతం 9-25 విరామసంగీతం 9-30 ఎ వలె 10-00 గేయ మాలిక 10-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 వకుళరంగం కదంబ కార్యక్రమము 7-30 మాళవికా కామన్‌గ్రాత్రం 8-15 దేశభక్తి గేయాలు 8-30 పి. ఎల్. జానకిరావు వీణ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశం. చైనాభూతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 లలిత సంగీతం 1-40 హిందీ వా. 2-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 పాంచజన్యం రూపకం 8-30 కల్పలత శ్రోతలు కోరిన పాటలు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం : చైనాభూతం 9-30 విశ్వవిద్యాయాలకు దా. కె. వి. రావు ప్రసంగం 10-00 వి. బి. కనకదుర్గ 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పాండర్ 7-00 ఆటుల్‌వాక్కు మత గ్రంథపఠనం 7-05 వాద్యగోష్ఠి, 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 ఉ. వా. 7-30 ఇళైవాణ్ణం : లాల్‌గుడి జయరామన్, లాల్‌గుడి శ్రీమతి వయోలిన్ యుగళం 7-45 రేడియో శ్రోతదిమలర్ 7-55 విరామ సంగీతం 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు 1-00 మాదర్‌నిగిస్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ మార్చన 2-00 ఉ. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు 2-40. ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎ. లక్ష్మి 6-05 ప్రాంతీయ శ్రేయిదికుర్పుగళ్ 6-15 శ్రేయిదికుర్పుగళ్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-30 చిత్రగానం 7-40 తిరుచ్చి వలె 8-55 విరామ సంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు 9-30 శ్రీనివాస్ తాయ్ తమిళ పద్యనాటిక 9-45 నిరంతర నోయాలి : తమిళ హాస్యప్రసంగం 10-00 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె 2-40 ప్రసారసమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, మత గ్రంథపఠనం 7-05 వాద్యగోష్ఠి, 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 ఉ. వా. 7-30 ఇళైవాణ్ణం : లాల్‌గుడి జయరామన్, లాల్‌గుడి శ్రీమతి వయోలిన్ యుగళం 7-45 రేడియో శ్రేయిదిమలర్ 7-55 విరామ సంగీతం 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు 1-00 మాదర్‌నిగిస్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ మార్చన 2-00 ఉ. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు 2-40. ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎ. లక్ష్మి 6-05 ప్రాంతీయ శ్రేయిదికుర్పుగళ్ 6-15 శ్రేయిదికుర్పుగళ్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-30 చిత్రగానం 7-40 తిరుచ్చి వలె 8-55 విరామ సంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు 9-30 శ్రీనివాస్ తాయ్ తమిళ పద్యనాటిక 9-45 నిరంతర నోయాలి : తమిళ హాస్యప్రసంగం 10-00 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

భారత్‌కు ఆయుధ సహాయం

పాక్‌కు, ఆసియాదేశాలకు ఆందోళనగా వున్నదట

కరాచీ, జులై 10: భారత్‌కు పాశ్చాత్య రాజ్యాలుచేస్తున్న ఆయుధ సహాయం నిత్యం పాకిస్థాన్‌కేగాక, తక్కిన ఆసియా రాజ్యాలకు గూడా ఆందోళనను, చికాకును కల్గిస్తున్నదని పాకిస్థాన్ వాణిజ్యమంత్రి శ్రీ వహీదుజ్జామాన్ గతరాత్రి పత్రికావిలేఖరులతో గొప్పిచేస్తూ అన్నారు.

"ఈ సందర్భంలో మనం మనదేశాన్ని రక్షియంకోవలసి వుంది. అందుకు మనం మార్పాంతరాలను అన్వేషించుకోవలసి వుంటుందని ఇప్పుడు పాశ్చాత్యరాజ్యాలు గ్రహించడం మంచిది" అని గూడా ఆయన అన్నారు.

ఇప్పుడు పాకిస్థాన్ ఆత్మరక్షణకోసం అధికంగా డబ్బును ఖర్చుపెట్టవలసి వుంటుందని, అందువల్ల ఆర్థికాభివృద్ధి అస్తవ్యస్తం అయ్యే ప్రమాదం పున్నదనిగూడా ఆయన చెప్పారు.

పాశ్చాత్యులు భారత్‌కు చేస్తున్న సహ

దక్షిణాఫ్రికా నౌకలు విమానాలపై ఆంక్షలు

వర్ణవివక్షణ విధానాలపై భారత ప్రభుత్వ ప్రతీకార చర్య: డర్బాన్ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 13:

దక్షిణాఫ్రికానుంచి వచ్చే నౌకలు, విమానాలు భారతదేశపు పట్నాల్లోను, విమానాశ్రయాలోను ఆగటానికి అనుమతించేది లేదని భారత ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న వర్ణవివక్షణ విధానాలను పురస్కరించుకొని ఆదేశంపై కొన్ని రకాల దౌత్య, ఆర్థిక చర్యలను తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రమితి సర్వప్రతినిధిసభ ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా భారతదేశం యిటీవల వర్తింపజేసిన ఆంక్షలలో యీ నిషేధ చర్యలు ఒక భాగమని భావిస్తున్నారు.

భారతదేశం, 1946 లో దక్షిణాఫ్రికాతో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకొని ఉంది. దక్షిణాఫ్రికాలోని భారతీయులపట్ల అవలంబించే విషయంలో సమితితీర్మానాలను అమలుజరిపే నిమిత్తం, లండన్‌లోని తమ దౌత్యకార్యాలయాలద్వారా, యీ ఉభయ ప్రభుత్వాలమధ్యగల ఆ కాస్త సంబంధంకూడా త్రుంచివేయబడింది.

దక్షిణాఫ్రికా వాపుటాలోవచ్చే నౌకలను భారతరేవుల దరిచేరనీయద్దని భారతప్రభుత్వం ఆయా అధికారులకు ఉత్తరువులు జారీ చేసినట్లు, విదేశాంగ వ్యవహారాలశాఖ నేడు జారీచేసిన యీ ప్రకటన వెల్లడించింది.

భారత నౌకలు, దక్షిణాఫ్రికారేవులవద్దకు పోకపోయినా, మనవాటు దక్షిణాఫ్రికా రేవులకు పోకుండా నిషేధిస్తూ భారతప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

దక్షిణాఫ్రికాలో సమకాలీన విమానాలను భారత విమానాశ్రయాలలో దిగటానికిగాని భారతదేశంపైగా ప్రయాణించటానికిగాని భారతదేశం అనుమతించదని అంతర్జాతీయ పౌరవిమానయానానికు తెలియపరచబడ్డది.

దక్షిణాఫ్రికాలోగల వ్యాపారాన్ని బహిష్కరించేవిషయంలో యీ రెండు దేశాల మధ్య వ్యాపారం జరగకుండా 1946 లోనే నిషేధపు ఉత్తరులు జారీచేయబడ్డాయని యీ ప్రకటన వెల్లడించింది. సాంస్కృతిక, మతసంబంధమైన కొన్నివస్తువులను మానవతాదృష్ట్యా అభిలషణీయ మార్గాలద్వారా రవాణాచేయటం జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం మరొకసారి పరిశీలించి, పత్రికలు మిత్రులు బంధువులనుంచి ఆయాచితంగా వచ్చే బహుమతులు, మిఠాయిలు ఆకుల్లో గూడిన బంగినపల్లి కొన్నికొన్ని పండ్లు అనుమతి తప్పా తదితర మార్గాలద్వారా ఉభయదేశాలమధ్య రవాణా చేయటానికి అనుమతించటం జరుగుతుందని ప్రకటించింది.

దక్షిణాఫ్రికా వర్ణవివక్షణ విధానాలపై 50 సంవత్సరాలవాడు మహాత్మాగాంధీ సరంభించిన పోరాటాన్ని ప్రస్తావించి, దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై భారతదేశమే ప్రథమంగా ఆర్థిక ఆంక్షలు ప్రకటించి ఉన్నదని నిదేశాంగ వ్యవహారాలశాఖ తెలియజేసింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం సమితిఆమోదించిన అనేక తీర్మానాలను పాటించకపోవటం మాత్రమే కాకుండా, సమితి నియమావళిని, మానవమర్యాదలను అడేవిగా ఉల్లంఘించింది.

1962 నాటి సమితి సర్వ ప్రతినిధి సభ తీర్మానాన్ని భారత ప్రభుత్వం యిప్పుడు పూర్తిగా అమలు జరిపింది. "సమితిలో: యితర సభ్యదేశాలు, విజానికి ప్రపంచ దేశాలన్నీ గూడా, దక్షిణాఫ్రికా చేత బహు క్రూరమైన వర్ణ వివక్షణ విధానాలు పరిహరింపజేయటానికి తమకు చేతనైన సమస్త చర్యలు తీసుకొనగలవని భారత ప్రభుత్వం ఆశిస్తున్నది.

డర్బాన్ వర్గాల వ్యాఖ్య

డర్బాన్, జులై 14 :—దక్షిణాఫ్రికా నౌకలు విమానాలపై భారత ప్రభుత్వం విధించిన నిషేధంవల్ల దక్షిణాఫ్రికాలో ఎట్టి ఫలితమూ ఉండదని యిక్కడి నౌకా పౌర విమాన వర్గాలవారు తెలియజేశారు.

ఈ ఉభయదేశాల మధ్య నడుస్తున్న నౌకలు గాని, విమానాలు గాని ఏవీ లేవని వీరన్నారు.

డెన్మార్క్ రేవులో దక్షిణ ఆఫ్రికా సరుకు

కోర్టు తీర్పువున్నా దింపడానికి కార్మికుల నిరాకృతి

కోపెన్‌హేగన్, జులై 6: నేడిచటికి స్వీడిష్ రవాణా నౌక అమెరిన్ వచ్చినప్పుడు దానినుండి దక్షిణాఫ్రికా సరకును దించటానికి కూలీలు నిరాకరించారు. దక్షిణాఫ్రికా వరుకును బహిష్కరించటం చట్టవిరుద్ధమని కోర్టు తీర్పునిచ్చియున్నప్పటికీ వారు సరకును దించలేదు.

కోపెన్‌హేగన్‌నుండి ఎ. ఎస్. పి. విలేఖరి ఇంకా యిలా వ్రాస్తున్నారు

దక్షిణాఫ్రికా వర్ణవివక్షణ విధానానికి నిరసనగా కోపెన్‌హేగన్ రేవు కార్మికులు ఈ నౌకనుండి సరకును దించటానికి నిరాకరించారు. ఇచటి రేవులో కూడా ఎవరూ సరకును దించలేదు.

దక్షిణాఫ్రికా బహిష్కరణోద్యమానికి తాము సుముఖులమని డేనిష్ పార్లమెంటులోని 175 మంది సభ్యుల్లో 100 మంది ఇటీవల అధికారికంగా ప్రకటించారు.

అమెరిన్ నౌకే కాక స్వీడిష్ రేవులో కాని నరకులను దించుకోవటానికి ప్రయత్నిస్తుంది. అక్కడకూడా ఇదే అవస్థ ఎదురైతే హాంబర్గ్‌కు వెళ్లవచ్చునని తెలుస్తున్నది.

యెమెన్‌లో విషపు బాంబు ప్రయోగం

సాక్ష్యం కన్పించదని సమితికి నివేదిక

సమితి, జులై 13 : యెమెన్—సౌదీ అరేబియా ప్రాంతంలో విషబాంబు ప్రయోగం ఆరోపణలను గురించి పరిశీలన చేసిన సమితి ప్రతినిధులు, అట్టి ప్రయోగం జరిగినట్లు రుజువుగాని, సాక్ష్యంగాని కన్పించడం లేదని సమితి ప్రధాన కార్యాలయానికి నివేదించారు.

ఈవారంలో మొదటి రోజుల్లో లండన్ 'డెయిలీ టెలిగ్రాఫ్' విలేఖరి ఈవిషపు బాంబు ప్రయోగాన్ని గూర్చి వ్రాశాడు. ఆ బాంబు బాధితులను తాను చూచినట్లు పేర్కొన్నారు.

సమితి పరిశీలకులు తమ ఈ నివేదికలో ఆ విలేఖరి చెప్పిన ప్రాంతాలు యెమెన్ రాచరికవాదుల చేతుల్లో ఉండటంవల్ల తాము అక్కడకు పోలేక పోయినామని, అయితే ఆ సమీపంలో తాము పరిశీలించిన ఇతర ప్రాంతాలలో ఎక్కడా తమకు ఆ బాంబు ప్రయోగం లక్షణాలు కన్పించలేదని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశం

24 వ తేదీ ఉదయం 9 గంటలకు

హైదరాబాద్, జులై 12 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి జులై 24వ తేదీన లేగా ప్రకటించినట్లు సా॥ 4గంటలకుగాక ఉదయం 9 గంటలకు సమావేశమవుతుంది. శాసనసభ జులై 22వ తేదీ సా॥ 4 గంటలకు సమావేశమవుతుంది.

మలేషియా ఒడంబడికపై యీ 9 న లండన్‌లోని మార్లబరో భవనంలో మలయా ప్రధాని శ్రీ టుంకూ అబ్దుల్ రహమాన్, బ్రిటిష్ కామన్వెల్తు మంత్రి శ్రీ డంకన్ శాండీస్‌లు సంతకాలు చేశారు.

144 వ సెక్షన్ ఉల్లంఘన

జూనాగడ్‌లో పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

జూనాగడ్, జులై 14 : 144 వ సెక్షన్ క్రింద జారీచేసిన ఉత్తర్వును ఉల్లంఘించి బహిరంగ సభను జరిపేందుకు ప్రయత్నించిన గుంపును చెదరగొట్టేందుకు నిర్వహధ్వాన్నాం ఇక్కడ పోలీసులు రెండుసార్లు బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది.

మై నారిటీ దాటని ఒక ఆడపిల్లవిషయమై రెండు మతాలవారి మధ్య ఘర్షణ జరిగిన అనంతరము 144 వ సెక్షన్ జారీచేయబడిన సంగతి పాఠకులకు విదితమే. స్థానిక జన సంఘం నాయకుడు సూర్యకాంత్ ఆచార్యతో సహా 12 మందిని పోలీసులు నిర్బంధములోకి తీసుకున్నారు. జూనాగడ్ నగరంలో మామూలు పరిస్థితి నెలకొడినదని, పూర్తిగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడినదని రాష్ట్రప్రభుత్వము ప్రకటించింది. అహమ్మదాబాదు నగరంలో ఆయుధాలను చేతబట్టుకొని తిరుగటాన్ని 15 రోజులపాటు నిషేధిస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వుచేశారు.

జూనాగడ్‌లో ఇద్దరు జనసంఘం కార్యకర్తలు అరెస్టుచేయబడినారని, వారిని విడుదల చేయాలని కోరుతూ గుంటూరు జనసంఘం కార్యదర్శి శ్రీ హరిప్రసాద్ పాత్ర ప్రకటించారు.

అక్రమంగా వలస వస్తున్న పాకిస్తానీల గెంటివేత

ప్రభుత్వ విధానం: శ్రీ శాస్త్రి వివరణ

అలహాబాదు, జులై 13 : దేశసమైక్యత, సామరస్యాలకు కృషిచేయాలని దేశాన్ని ఆర్థికంగా పారిశ్రామికంగా పటిష్టంచేయాలని దేశాయాంగమంత్రి శ్రీలాల్‌బహదూర్‌శాస్త్రి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఇచట ముస్లిమ్‌లు ఎక్కువగాఉన్న ఒక ప్రాంతంలో జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ వారీ విజ్ఞప్తినిచేశారు. ఇటీవల ఈ ప్రాంతంలో రెండు ముస్లిమ్ తెగల మధ్య సంఘర్షణ జరిగింది. ఆ విషయమై ప్రస్తావిస్తూవారు అధికసంఖ్యాకు లెవ్వరు సహనం, సర్దుకునే లక్షణాలు కలిగివుండాలని అన్నారు. ఇటువంటి చిన్న గొడవలను నేర్పుతో పరిష్కరించకపోతే అవి ప్రమాదకరమైన సమస్యలుగా తయారవుతాయని వారు చెప్పారు.

ప్రజలు కుమతభాషితత్వాలకు దూరంగా ఉండాలని అధికారభాషానుసన్నపై పేరికు దిగవద్దని వారు విజ్ఞప్తిచేశారు.

భారతప్రభుత్వం అస్సాంమున్నగు ప్రాంతాలనుండి ముస్లిమ్‌లను తరిమివేస్తున్నట్లు పాక్ వార్తాపత్రికలు చేస్తున్నదుష్ప్రచారం కేవలం నిరాధారమైనదని వారు తెల్పారు. స్వదేశంలో పాక్ పౌరసత్వాన్ని స్వీకరించి పాకిస్థాన్‌లో 8 లేక 10 సిళ్ళు నివసించినవారిని మాత్రమే భారత్‌నుండి వారిదేశానికి పంపివేయాలనేది భారత సంకల్పమని శ్రీ శాస్త్రి తెల్పారు.

పిపి వ్యవధిలోగాయిన తర్వాత భారత్‌లో ఉండిపోతున్న పాకిస్థానీ ముస్లిమ్‌ల విషయమై ఉన్న లాభాధికారులు దర్యాప్తు వేయాలని తాము కోరామని వారు చెప్పారు. భారత ముస్లింలకు వారు పోమీ నిచ్చారు.

అస్సాం, త్రిపుర, పశ్చిమబెంగాల్లోనివారిని మినహాయించుకోగా భారత్‌లో పాకిస్థానీ ముస్లింలు 60,000 మంది వున్నారని వారు ప్రభుత్వానికి అనేక సమస్యలను తెచ్చిపెడుతున్నారని దేశాయాంగమంత్రి తెల్పారు.

చైనాతోవచ్చిన తగాదా విషయమై ప్రస్తావిస్తూ వారు భారత్ తన ఆత్మగౌరవం, ప్రతిష్టలకు భంగకరంగాలేని శాంతియుత సంప్రతింపులద్వారా ఈసమస్య పరిష్కారం కావాలని కోరుతున్నదని తెల్పారు. మళ్ళీ దాడిజరిగే పక్షంలో చైనాపై గట్టిదెబ్బ తీయటానికి ప్రభుత్వం సాయుధసేనలను పటిష్టం చేస్తున్నదని వారు తెల్పారు.

ప్రతిపక్షాలు ప్రభుత్వాన్నిగూర్చి చేస్తున్న అనుచిత విమర్శలను వారు ఖండించారు.

తమ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన కొంత ప్రాంతంలో వారు పర్యటించారు. కర్జేరియా, నైనీగ్రామాలలో బహిరంగసభలలో మాట్లాడారు.

హైదరాబాద్, జులై 13 : కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ ఉదయం రాజ్‌భవన్‌లో దిగారు.

గవర్నరు, శ్రీమతిరాజకుమారి శ్రీ నగేష్ శ్రీ మొరార్జీగౌరవార్థం ఏర్పాటుచేసినవిందుకు వెళ్లారు.

చైనా ధోరణిపై రష్యా దండయాత్ర

(1 వ పేజీ తరువాయి)

పాయంతో సోవియట్ కేంద్రసంఘం ఏకీభవించ లేకుండా ఉంది."

"ఇలాంటి అభిప్రాయాలు మార్క్సిజం లెనినిజం మూలసిద్ధాంతాలకుపూర్తిగా విరుద్ధం" 'ఆటంబాంబ్' కాగితం పులివంటిదే వని అనుకునేవారు. ఈ బాంబువల్ల కలిగే వినాశమెటువంటిదో పూర్తిగా గ్రహించక పోతున్నారు.

"ఇరవంతా మేము తాపీగా ఆలోచించాం. ఆణ్వస్త్రాలను మేము తయారు చేస్తున్నాం. తగినంతసంఖ్యలో తయారు చేశాం. ఈ అస్త్రాల వినాశకత్వ ఎటువంటిదో మా కు బాగా తెలుసు. సామ్రాజ్యవాద దేశాలు మాపై యుద్ధాన్ని తెచ్చిపెడితే, దురాక్రమణదారుపై ఈ భయంకర అస్త్రాలను ప్రయోగించడానికి మాచేయి వణకదు. కాని అలా మాపై దాడిజరిగకుండాఉంటే మాకు మేమెముందరగా ఈ అస్త్రాన్ని ప్రయోగించం."

"లెనిన్ ప్రవచించిన శాంతియుత సహజీవన విధానాన్ని మేము అనుసరిస్తాం. ఈ విధానాన్ని అనుసరించడం సోవియట్ ప్రజల కర్తవ్యం; ఇతరదేశాల కర్తవ్యం అని మా పార్టీ అభిప్రాయం.

"శాంతిని సుస్థిరం చేయాలంటే, సోషలిస్టు వ్యవస్థను పటిష్టంచేయాలి. విమోచన పోరాటాలనూ, విప్లవకర్తల పైనా దాని పట్ల కుబడి పెరిగేట్టు చేయాలి."

సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి, తదితర మార్క్సిస్ట్, లెనినిస్ట్ పార్టీలకు, చైనాకమ్యూనిస్టు నాయకులకుమధ్య యుద్ధము, శాంతి సహజీవన విధానాలపై తీవ్ర విభేదాలున్నట్లు 'క్యూబా సంక్షోభం సందర్భంలో అంటే 1962 లో స్పష్టపడింది. సోషలిజాన్ని శాంతినికోరే శక్తులు, యుద్ధోన్మాదులు మెడలు విరిచి శాంతికి ఒప్పించవేస్తే, చైనానాయకులు అమెరికా దురాక్రమణ సామ్రాజ్యవాదాన్ని విమర్శించేబదులు సోవియట్‌పార్టీని, సోవియట్ యూనియన్‌ను దుయ్యబట్టడం సాగించారు. పోరాటంలో ఉన్న మిత్రుడికి చేదోడుగా ఉండటానిమారు, విమర్శకులస్థానంలో కెక్కారు.

'కరిబియన్ ప్రాంతంలో ఆసలే రెచ్చి ఉన్న పరిస్థితిని మరింత రెచ్చగొట్టాలని చైనా నాయకులు బహిరంగంగా ప్రయత్నించారు. అగ్నికి ఆజ్యంపోశారు.

"దెబ్బకు దెబ్బ" అనే చైనా నాయకుల నినాదం, మిగతా సోషలిస్టుదేశాల విధానానికి వ్యతిరేకం. ఇది ప్రపంచాన్ని యుద్ధవాతావరణంలకు లాగాలనే సామ్రాజ్యవాదుల విధానానికి తోడ్పడుతుంది; అయుధాల ఉత్పత్తి పోటీని ప్రోత్సహిస్తుంది. అంతర్జాతీయంగా ఉద్రిక్తతను ముఖ్యంగా అమెరికాసోవియట్‌మధ్య పరిస్థితిని విషమింపచేస్తే, తమకు ప్రయోజనం ఉంటుందని చైనా నాయకు లీ పని చేస్తున్నారనే ఒక అభిప్రాయం ఏర్పడింది. అవతలివారు రెచ్చగొడితే సోవియట్ రష్యా కూడా రెచ్చగొట్టాలని వారి అభిమతం. అలా చేసినట్లయితే సామ్రాజ్యవాద కూటంలో 'ఉన్మాదులు' పన్నిన వలలో చిక్కుకోడమే అవుతుంది.

చైనా నాయకులున్ వ్యక్తి ఆరాధ తత్వాన్ని సంరక్షించేవారుగా ఉయారై వ్యక్తి ఆరాధ తత్వం ప్రజల కాలం నాటి పద్ధతులు సిద్ధాంతాలు, నీతులు అని, ఇతర పార్టీలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారు.

"ఇది సహజమైన ప్రవర్తన. ఇందులో సేరు ప్రతిష్ట రాబోదని మేము నిర్మొగమాటంగా చెప్పడం, వ్యక్తి ఆరాధన తత్వాన్ని సమర్థించడంలో చైనీయుల ఉద్దేశ్యమేమిటో తెలియదు సమాజానికి అంతర్జాతీయ ఉమ్మడి సిద్ధాంతం ఉద్భవించిన మొదటిసారిగా వ్యక్తి ఆరాధన తత్వాన్ని పొగడే స్థితికి వచ్చాం."

రాజ్యాల మధ్య సహజీవన విధానాన్ని కొంగొట్టేవారికి, కొల్లగొట్టబడేవారికి మధ్య సహజీవనంగాను. పీడిత ప్రజలకు, పీడించేవారికి మధ్య సహజీవన విధానంగాని, కార్మికులకు సామ్రాజ్యవాదులకు మధ్య సహజీవనంగాను సోవియట్ పార్టీ మార్చి వేస్తున్నదంటూ జూన్ 14 లేఖలో చైనా కమ్యూనిస్టు పార్టీ చేసిన ఆరోపణలు "దారుణమైన సిద్ధాంతపరంగా" సోవియట్ పార్టీ కేంద్ర సంఘం అభివర్ణించింది.

సైన్యానికి సాంకేతిక సిబ్బంది సమీకరణ

దేశంలో పర్యటనకు 12 బృందాల ఏర్పాటు

మద్రాసు, జులై 12: సైన్యంలో పనిచేసే నిమిత్తం ఇంజినీరింగ్ కళాశాలలనుండి తదితర సాంకేతిక విద్యాసంస్థలనుండి ఫీజైనలు తరగతి విద్యార్థులను చేర్చుటకుగాను సైనిక కేంద్ర కారాలయంపండెండుపెక్నికల్ సెలెక్షన్ బోర్డులనునియమించారు.

మద్రాస్ గ్రిడ్స్‌లో మార్చి ఏప్రిల్ నెలల్లో పర్యటించిన సీనియర్ సైనికోద్యోగుల ప్రత్యేక బృందము ఇంజినీరింగ్ కళాశాలలనుండి ప్రోత్సాహము బాగాలేదని తెలియజేశారు. పరీక్షలు జరుగుతూ వున్నప్పుడు, లేదా శంపు ఇవ్వబోయేముందు పర్యటన జరగడము ఇందుకు కారణము అయివుండవచ్చని పర్యటన బృందంలో ఒక సభ్యుడైన కర్నల్ ఎస్. ఎస్. చౌదరి చెప్పారు.

సైన్యములో ఉద్యోగము లాభదాయకం కాదనే దురభిప్రాయం ఒకటి దక్షిణాది ఇంజినీరింగ్ విద్యార్థులలో వుందని, ఇంటర్వ్యూకు నమర్థులు రావడములేదన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు నిష్పక్షపాత వ్యక్తిగత ఆజమాయిషీకి వీలులేనంతగా వుండటం విద్యార్థుల సమరత దెబ్బతింటోందని చెప్పారు. సివిల్ ఉద్యోగాలలో ఎక్కువ జీతాలు, ప్రమోషన్ అవకాశాలు వున్నందున తెలివైన, చురుకైన ఇంజినీర్లు సైనిక సేవకు ముందుకురావడం లేదని చెప్పారు.

సైన్యంలో సాంకేతిక సిబ్బందికి మంచి అవకాశాలు వున్నాయనీ, విశ్వవిద్యాయ ప్రవేశ పథకము క్రింద ఈ బోర్డుల ఏర్పాటు జరిగిందని కర్నల్ చౌదరి అన్నారు. ఆత్యవసర పరిస్థితి తొలగినతరువాత తిరిగి వచ్చేవారి కోసము మొదటి తరగతి ఉద్యోగాలలో 70% కేటాయింపులాలని వుత్తర్వు అయినట్లు తెలియజేశారు.

ఎన్నిక అయిన అభ్యర్థికి ఇంటర్వ్యూ తేదీనుండి రు 400 లు ఇస్తారని, కళాశాలలో వుంటూనే ఈ జీతము తీసుకోవచ్చని అన్నారు. పరీక్ష ప్యాసయిన తరువాత ఆఫీసర్ల శిక్షణకు పంపుతారు. తరువాత కమిషన్ ఉద్యోగిగా మారుస్తారు. సైన్యములో చేరే టప్పుడు రు 675 లు వచ్చేవారికి 16 సంవత్సరాల తరువాత రు 1600 లు వస్తుందని ఇది ప్రయివేటు ఉద్యోగాలతో పోలిస్తే చాలా మెరుగు అని అన్నారు.

యన్. సి. సి. రిక్రూట్ మెంట్

దక్షిణాదినుండి మంచి ప్రోత్సాహం

మద్రాస్, జులై 13 : దక్షిణాది రాష్ట్రాలలో యన్.సి.సిలో చేరటానికి తగినంతమంది విద్యార్థులు ముందుకు వస్తున్నారని యన్. సి. సి.దళ మద్రాస్ కమాండెంటు కర్నల్ ఎస్.ఎస్. చౌదరి తెలియజేశారు.

మద్రాసు నగరంలోనే సీనియర్ డివిజన్ 8 వేలనుండి 20 వేలు అయిందని, ఇంతమందికి శిక్షణ ఇచ్చేందుకు తదనుగుణముగా అధ్యాపకసిబ్బంది పెరగవలసివుందని ఆయనఅన్నారు. సాధారణముగా ఈ అధ్యాపక సిబ్బందిని సైన్యమే సరుకూరుసు గదని చెప్పారు.

"విశ్వవిద్యాలయ నిరాళాలసంఘం ప్రతి కళాశాలకు రిజర్వుగా కల్పుల శిక్షణ సౌకర్యాల నిమిత్తము రు 2,500 లు మంజూరుచేశారు. ఈ మొత్తము వినియోగపుపుతోంది యన్. సి. సి. యన్. సి. సి ఇప్పుడు విద్యార్థులకు ఉపాహార అంపెన్సు ఇవ్వడానికి మద్రాస్ ప్రభుత్వము అంగీకరించింది. కవాతు అనంతరము ఈ మొత్తమునుపయోగిస్తున్నారు. వారాంతపు పర్యటనములకు బయటకు వెళ్లినప్పుడు భోజనముకోసము రు 2 లు ఖర్చుచేయుటకు అనుమతించబడింది" అని చౌదరి చెప్పారు.

జీవితబీమాలో దక్షిణాది ముందంజ

మద్రాస్, జులై 13 : జీవితబీమా వ్యాపారంలో దక్షిణప్రాంతము ముందంజగా వుంది. 1963 మార్చిలో అంతమైన 15 నెలల్లో మొత్తం వ్యాపారం రు 745 కోట్లలో రు 201 కోట్ల వ్యాపారం దక్షిణాదినుండి లభించింది. దేశ అంతటిలో రు 5.59 కోట్ల కొత్త వ్యాపారం సంపాదించి త్రివేంద్రం శాఖ అగ్రస్థానములో వుంది. గ్రామాల్లో ప్రచారమును పుర్వదము చేయనున్నట్లు ప్రజాసంబంధాల ఉద్యోగి శ్రీ పి. యు. జీజా తెలియజేశారు.

జలియన్వాలా బాగ్‌లో రెండుస్థంభాల కొటారు ఆవిష్కరణం

అమృత్‌సర్, జులై 14: చిరకాలంగా ఉన్న దైవాన్ని పురస్కరించుకొని నిన్న సాయంకాలం ఈ నగరంలో రెండుస్థంభాలయధ్వజకొట్టారు ఆవిష్కరించారు. ఇందులో ఒకటి అక్కడి అక్కడే దురణంచారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడ్డ ముగ్గురిని ఆస్పత్రిలో చేర్చారు పరిశీలనాధ్యాప్తు జరుగుతున్నది.

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి

తేదీ 1-8-63 నుండి 3-8-63 వరకు "పవిత్రోత్సవము"

శ్రీ వెంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవమును తేదీ 1-8-63 నుండి 3-8-63 వరకు 3 దినములు టి. టి. దేవస్థానమువారు జరిపించెదరు. ఈ ఉత్సవము, 31-7-63 తేదీ రాత్రి అంకురార్పణతో ప్రారంభింపబడి, సాంప్రదాయ పద్ధతుల ప్రకారము శాస్త్రీయముగా హోమములు, వేదపఠనము వగైరాలతో నడుపబడును. విగ్రహములకు పట్టుదారములతో పవిత్రముల నలంకరించెదరు. భక్తులు స్వామిని ఆతరుణములో పూజింపగోరదమైనది.

తిరుపతి, 12-7-63 } (సం) సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులకు బ్రాంబులు-టెక్స్

పూపు మీ అదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిస్తే, మీపరిస్థితి ఎవర్యను గురించిస్తే మీరు తెలుసుకోగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీకు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు లభ్యోగ్య విషయము, వరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధివిక్రేతవములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న.పై. లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ప్రభావము లేదైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మాభోగట్టా తృప్తిగా లేనియెడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISH (A.P.M.)
P. B. 86, JULLUNDUR CITY.

త్వరగా చెడిపోయే బలాస్ట్‌లను కొనకండి!

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్ట్‌లను*

అమర్చుకొంటే త్వరగా చెడిపోతాయన్న చిక్కు వుండదు



ఫిలిప్స్ కొనండి — డబ్బు మిగుల్చుకోండి

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు దీపపు వేడిని చిటికెలో చెదరగొట్టి చల్లగా వెలిగేలా చేస్తాయి. సరిగ్గా వాడితే ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు తప్పక చాలా కాలం మనగలవు. ఫిలిప్స్ నాణ్యతకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చును. ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్ట్‌లను అమర్చుకొని డబ్బు మిగుల్చుకోండి.

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు అంతర్జాతీయ నమూనాల ప్రకారం చేయబడినవి. ఐఇసి 82

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు

★ స్వల్పకాలంలో దీపం చెడిపోయి మళ్లీ కొనుక్కునే అవసరం లేదు.
★ దీపాలకు సరియైన వాట్టేజీని అందజేయును— ఎక్కువ కాంతి నిచ్చునట్లు చేయును.
★ పనిచేసేటప్పుడు చప్పుడు చేయవు.
★ ఉష్ణ వేళలకు తగినట్లు చేయబడినవి. చెమ్మ వేళలకు చెక్కు చెదరవు.

మీ ఫిలిప్స్ డీలరు వద్దకు వెళ్లి ఇంకా పూర్తి వివరాలు తెలుసుకోండి.

మీ ఫ్లూరెసెంట్ ఫిట్టింగులలో

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను

అమర్చి దీపం బాగా వెలిగేలా చూచుకోండి—ఖర్చు కూడా కలిసి వస్తుంది

PHILIPS

JWTP5950 *సాధారణంగా 'చోక్' అని అంటూ వుంటారు. ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

ప్రదేశ్ గీత పారిశ్రామిక సలహాసంఘాన్ని ఏర్పర్చాలి

కృష్ణాజిల్లా గీతపనివారల విజ్ఞప్తి

బందరు, జులై 14 : అనుభవజ్ఞులైన గీతపారిశ్రామికుల నాయకులతో ప్రదేశ్ గీత పారిశ్రామిక సలహాసంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణా జిల్లా గీత పారిశ్రామికులసంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

గత ఆదివారం ఇక్కడ జరిగిన ఈ సమావేశానికి అధ్యక్షవహించిన శ్రీ ఆంకెం వెంకటపతి మాట్లాడుతూ తీపిలను వేలుకు గీత పారిశ్రామికులకు అందుబాటులో వుండేట్లు చూడాలన్నారు. ప్రదేశ్ సభలు జరుపుటలో గీతపారిశ్రామికుల సంపూర్ణ సహకార సహాయాలు పొందుటకు అప్పోనసంఘాన్ని ఏర్పరచుటకు అనుమతి ఇవ్వవలసిందిగా ప్రదేశ్ సంఘాధ్యక్షుని కోరుతూ సమావేశము తీర్మానించింది. జిల్లాలో ఆదనంగా గీతనరల్లి, కొడాలి, విస్సన్నపేట వగైరా గ్రామాలలో ప్రత్యేకంగా తీపికల్లు దుకాణాలు స్థాపించవలసినదిగాను ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలవరకు తీపికల్లు అమ్ముటకు అనుమతినీ దుకాణాల ఆదాయములను ఆదాయపుపన్ను నిబంధనలనుండి మినహాయించవలసిందిగాను, గీతకు సంబంధించిన తాటి ఈతచెట్లను జాతీయంచేసి' మునిసిపాలిటీ పంచాయతీల అధికారులబారినుండి తప్పించి గీతపనివారు కోరిన చెట్లను మోటార్పు కట్టిననెంటనే నంబర్లు వేసి గీతకు అనుమతించేలగున చేయవలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వంవద్దకు రాయబారము పెట్టుటకు 10 మంది సభ్యులతో ఒకసంఘం నియమించబడినది.

కొత్తరకం రాకెట్లు: రష్యా ప్రయోగం

మాస్కో, జులై 10 : అంతరిక్షంలోకి కొత్తరకం వాహకవేధులను (క్యారియర్ రాకెట్స్) జయప్రదంగా ప్రయోగించినట్లు టాస్ ప్రకటించింది. మధ్య పసిఫిక్‌లో గత నెలలోను, 6 నెలలోను ఈ ప్రయోగాలు జరిగాయి అనుకున్నవిధంగా సరిగానే రాకెట్లు పనిచేశాయి. వాటి తాలూకు సామగ్రి కూడా సక్రమంగానే పుపయోగపడింది. అంతరిక్ష పరిశోధనకు ఇవి ప్రయోగించబడినవని టాస్ వివరించింది.



భారతదేశంలో అమెరికా రాయబారిగా పదవీ విరమణ చేస్తున్న ఆచార్య జె. కె. గాల్‌బ్రెత్. యీ 12 న కొలంబో వెళ్తూ మదరాస్ మీనంబాకం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు అమెరికా కాన్సుల్ జనరల్ ఆల్బర్ట్ బి. ఫ్రాంక్లిన్ (మధ్యలో ఉన్నవారు) గాల్‌బ్

సంపాదకీయం

మీనన్‌కు తిరిగి మంత్రిపదవి?

—అతివాదుల ఎత్తు

* శ్రీ కృష్ణభాటియా *

దేశరక్షణ లాబీ పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నట్లు భారత ప్రభుత్వం పార్లమెంటు సభ్యులతో చైనావారు కీలక సరిహద్దు కేంద్రాలనుంచి వెనక్కి వెళ్ళిపోతారని అనుకున్నా, శ్రీ కృష్ణమేనన్ మంత్రివర్గంలోకి తిరిగి వచ్చే అవకాశాలు మాత్రం అంతగా లేవు. ఈ మాజీ రక్షణ మంత్రి స్నేహితులకు కూడా ఈ సంగతి తెలుసు. అయినా ఏవో రెండు భావాలు కనుపిస్తున్నాయి. కనుక ప్రయత్నించలేదన్నందు తమకు రాకూడదని వారి తాపత్రయం.

అందుకే ఈ మధ్య ఆయనను రప్పించడానికి ప్రయత్నాలు సాగాయి. శ్రీ కె. డి. మాలవియా నిష్క్రమణతో మంత్రి మండలి నామపక్ష స్వరూపం పోయిందని, దాన్ని తిరిగి తెప్పించాలని అది మీనన్ పునఃప్రవేశంతో సాధ్యమని వారి వాదన.

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించిన అనేక ఇతర అంశాలపై శ్రీ నెహ్రూ తన మనస్సును లగ్నం చేసి ఉండక పోయినా, ఈ ప్రతిపాదన మాత్రం తోసివుచ్చబడింది. మితవాద వర్గాల వత్తిడికి తట్టుకోలేనంత బలహీనుడనని నెహ్రూ భావించడం లేదు. వామపక్ష వర్గం మాత్రం ఈ విషయమై సందేహిస్తుంది.

* * *

ఇటీవల కొన్ని రచనలు కానవచ్చాయి. అవి శ్రీ మీనన్‌వే అయి ఉంటాయని పెక్కు, తుంది భావం. అయినా శ్రీ మీనన్ మాత్రం ప్రధానమంత్రి ప్రభుత్వ వ్యవహారాలు చూస్తున్న తీరుపట్ల చింతకు పడుతున్నారని తోస్తుంది. అందుకనే కాబోలు ఒక సందర్భంలో ఆయన బ్రిటిష్, అమెరికన్ ప్రతిపక్షనాయకుల సదుపాయం శ్రీ నెహ్రూ కన్నుడు ప్రభుత్వంపై పూర్తి అదుపు ఉంచలేక పోతున్నారని అభిప్రాయం వెల్లడించారు. ఆ పత్రికలంటే ఆయనకు చులకనగా మండు.

శ్రీ మీనన్, ఆయన వర్గం చిరాకుకు [illegible] కూడా కనుపిస్తున్నాయి. [illegible] నెహ్రూ పొమ్మనలేక పొగపెట్టి [illegible] ఆలోచనకి పిలుపేదని, వామపక్ష [illegible] ప్రభుత్వానికి ఉంటుం [illegible] ఈ వర్గం పక్షులు ఏర్పాదులు కూడా [illegible] ఒకప్పుడు కమ్యూనిస్టులు అనే [illegible] శ్రీ నెహ్రూ అభ్యుదయ దృక్పథం గలవారేగాని ఊగుసలాట ఎక్కువ. కాబట్టి ఆయనకు అండగా ఎప్పుడూ కొందరు నిల రనిగాని ప్రధానిపై తిరుగుబాటు చేస్తారని అనలేం. అయితే ఆదే వ్యాఖ్యానం ఈ నాడు గాని ఆయనకోసడం పొరపాటు. నెహ్రూ మంత్రివర్గంలోని కొందరు కూడా చేస్తున్నారు. చిని వెడగొట్టుకుని బయటకు పోతే రాజకీయ రంగంలో ఎదుర్కొనవలసివచ్చే చిక్కులు వారికి తెలుసు. పైగా పార్టీలో వారికి వస్తు రం ఒక చిన్న వర్గం అండ ఉండనే ఉన్నది. బయటకుపోతే ఆ కాస్త అనుచర వర్గం కూడా దొరక్కపోవచ్చు.

అందుకనే తమ నిరాశను నిస్పృహను దూరం చేసుకునేందుకు ఏదో చర్య— అంత త్వరపడి కాకుండా— తగ్గు స్థాయిలో వారు తీసుకోవచ్చునని తోస్తున్నది. శ్రీ మాలవియా యు. పి. రాజకీయాలలో ప్రవేశించి కీ. శే. కిద్వాయ్ వారసుడుగా తయారవుదామని ప్రయత్నించే అవకాశం ఉన్నది. శ్రీ మీనన్ కాంగ్రెసు వెలుపలగల వామ పక్షవర్గాలతో దోస్తీ కలిపి తన బలం వృద్ధి చేసుకోగల సూచన కూడా ఉన్నది. అదీకాకపోతే మరో వార్తా పత్రికో వారపత్రికో ప్రారంభించవచ్చు.

ఉద్యోగంలేని రాజకీయవేత్త ధైర్యం, నిబ్బరం కోల్పోయే వ్యక్తి, ఇక చేసేదేముంది స్వంత పత్రిక పెట్టుకోవడంకంటె!

రాష్ట్రపతిని విమర్శిస్తూ, కమ్యూనిస్టు పార్టీ కేంద్ర మండలి తీర్మానం చేయడం, వాదనకు నిలవేదికాదు. పైగా రాజకీయంగా చాలా అనుచితమయిన ఆచారం కూడా.

రాజ్యాంగంలో రాష్ట్రపతి నామమాత్రపు అధికారాలు గల దేశాధిపతి అని మనకు తెలుసు. అట్టి పెద్దను క్రిందకు లాగి బహిరంగంగా అందరినీ ఖండించినట్లు ఖండించడం చాలా అసమంజసం.

ఒకవేళ ప్రభుత్వం విధానాలను దృష్టిలో ఉంచుకుని ఆ విమర్శ చేస్తే నెహ్రూపై చేయాలిగాని, రాష్ట్రపతిపైగాదు. ఒకవేళ శ్రీ రాధాకృష్ణన్ ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా మాట్లాడివుంటే, ఆ సంగతి చూసుకోవలసింది నెహ్రూ—రాధాకృష్ణన్, ఇద్దరే. అసలు ఇంతకూ కెనెడీ—రాధాకృష్ణన్‌ల ప్రకటన ప్రతి ముందుగా ఢిల్లీకి పంపబడి నెహ్రూ ఆమోదం పొందినట్టిదే.

ఇంతకూ కమ్యూనిస్టులు ఒకందుకు సంతోషించాలి. ఆ ప్రకటనలో 'చైనా కమ్యూనిస్టు విస్తరణ వాదం' అన్న పదాన్ని తొలగించేసి, 'చైనా విస్తరణవాదం'గా మార్చింది శ్రీ రాధాకృష్ణన్! భారత్‌తగాదా చైనాతోగాని, చైనా కమ్యూనిజంతో కాదని ఆయన స్పష్టం చేశారు.

—("స్టేట్స్‌మన్" సౌజన్యంతో]

గవర్నరు శ్రీ నగేశ్ ఈమధ్యను నతినమేతంగా శ్రీశైలం దేవస్థానాన్ని సందర్శించినప్పుడు ఆలయమర్యాదలతో ఆయనకు స్వాగతమిచ్చారు.

రాజధాని వార్తలు

గుంటూరు జిలా గ్రామాలకు రిమిషన్

హైదరాబాద్, జులై 12: గుంటూరు రేవెళ్ళ, తెనాలి, బాపట్లతాలూకాలలో పరదదెబ్బతిన్న గ్రామాలకు 1372 ఫసలీ భూమి శిస్తు రిమిషన్ మంజూరుచేశారు. 4 అణాలోపు పంటకు పూర్తి రిమిషన్, 4 కు పైన 6 అణాలోపు పంటకు సగము మాగాణిశిస్తు, వీటితీరువా రిమిషన్ ఇస్తారు.

మశూచి నిర్మూలన వారము

హైదరాబాద్, జులై 12: భారత ప్రభుత్వ సమాచారిక, ఆరోగ్యమంత్రిత్వాలు సెప్టెంబరు 25 నుండి మశూచి నిర్మూలన వారము జరపాలని నిశ్చయించారు.

రాష్ట్రపతి పరిశ్రమల సలహా మండలి

హైదరాబాద్, జులై 12: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జులై 8 నుండి రాష్ట్రపతి పరిశ్రమల సలహామండలిని పునర్నిర్మాణం చేయాలని వుత్తర్వు చేసింది.

ఈ క్రిందివారు సలహామండలి సభ్యులుగా వున్నారు. పరిశ్రమలమంత్రి (అధ్యక్షుడు) శ్రీ వి. ఆర్. చిత్తా (ఉపాధ్యక్షుడు)

అనధికారసభ్యులు: శ్రీమతి వసుమాజీగం, శ్రీ సి. అన్నారావు, శ్రీమతి రోడమిస్త్రి. శ్రీ ఎ: వెంకటరాయుడు (నర్సాపురం), శ్రీమతి సుగుణమణి, ఆంధ్ర మహిళాసభ, శ్రీమతి కుముదినీదేవి; శ్రీ తపాడుక్ హుస్సేన్, శ్రీ జి. రామబ్రహ్మం, (కువ్వం) శ్రీమతి వహీబుద్దీన్; శ్రీ వి. వెంకటసామి నాయుడు, మచిలీపట్నం; శ్రీ ఎస్. చంద్రయ్య జి. వెంకటకృష్ణయ్య, శ్రీ జి. అప్పలరాజు, శ్రీమతి కమల్ చౌదరి, కాకినాడ; శ్రీ బావయ్య, శ్రీ యం మాణిక్‌రావు, శ్రీ వై. ఎస్. రావు. శ్రీ కే. వి. కేశవులు.

మద్యనిషేధ పరిశీలనా బృందం పర్యటన

హైదరాబాద్, జులై 13: కేంద్రప్రభుత్వము విధ్వాటుచేసిన మద్యనిషేధ పరిశీలనా బృందం జులై 25 నుండి 30 వరకు ఆంధ్రప్రదేశ్ సందర్శించనున్నారు. ఈ బృందము వకు సూచనలు సలహాలు చేయదలచినవారు తమ పూర్తి చిరునామాను జులై 20 లోగా 'ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, ప్రొహిబిషన్ స్టడీ టీం కేంద్ర డిప్యూటీ శాఖ్రటరీ, రెవిన్యూ డిపార్టుమెంట్, హైదరాబాద్' కు పంపవచ్చును.

స్వర్ణకారుల బిడ్డలకు ఉచిత విద్య

హైదరాబాద్, జులై 12: 14 కారెట్లకుమించిన బంగారము వస్తువుల తయారీని నిషేధించిన ఫలితముగా నిరుద్యోగులైన స్వర్ణకారుల బిడ్డలకు 7 వ ఫారము వరకు పూర్తిగా విద్య నేర్పాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ వుత్తర్వు చేసింది.

మేయర్ వరద బాధితులసహాయసంఘం

హైదరాబాద్, జులై 12: మేయర్ వరద బాధితుల సహాయ సంఘం నిన్న బేగంపేటలో శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షతన సమావేశమై గత సంవత్సరం చేసిన ఎనిమిదిమంది చేశారు. వసూలు చేసిన రు 87 వేలు వర్షపు ప్రాంతాలలో వుండేవారికి పునరావాసము కల్పించుటకు 16 యకరాల భూమిని కొనుటకు వినియోగించాలని నిశ్చయించారు.

నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల వార్షిక మహాసభ

హైదరాబాద్, జులై 12: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశము జులై 14, 15 తేదీలలో విజయవాడలో పాపాషామహాల్‌లో జరుగుతుంది. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభిస్తారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి ఉపన్యసిస్తారు. 15 వ తేదీన "అత్యవసర పరిస్థితిలో ఉద్యోగుల కర్తవ్యం" గూర్చి గోష్ఠి జరుగుతుంది. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ ఎస్. ఆర్. వాస్వాదా

హైదరాబాద్, జులై 12: అఖిలభారత జాతీయ కార్మిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వాస్వాదా జులై 18 న వచ్చి మూడురోజులు ఇక్కడ వుంటారు. అనేక కార్యక్రమాలో పాల్గొనుటయేగాక రాష్ట్రజాతీయ కార్మిక కాంగ్రెసు కార్యవర్గంలో ఏర్పాటు ప్రతిష్టంభనను తొలగించుటకు యత్నిస్తారు.

మహాకవి కాళిదాసు మిథిలా వాసియా?

పాట్నా, జులై 13: మహాకవి కాళిదాసు మైథిలుడని అయన నివాసస్థానం మిథిల అని ఒక క్రొత్త సిద్ధాంతం ఇప్పుడు బయలుదేరి తీయబడింది.

మైథిలీపండితులు ప్రతిఏడు "సారస్వత సభ" అని ఒక సభను జరుపుకుంటూ వుంటారు. ఈ యేడుగూడా ఆ సభ జరిగింది. అందులో మైథిలీ బ్రాహ్మణుడు తమ తమ పిల్లలకు పెండ్లి సంబంధాలు నిశ్చయం చేసుకుంటారు. ఈ సభలో మహాకవినిగూర్చిన సైద్ధాంతం ప్రతిపాదితమైంది.

ఇప్పుడు ఈ సిద్ధాంతాన్ని వీరు లేవదీయడానికి ఆధారం ఇది. మహాకవి తన గ్రంథాలలో, ముఖ్యంగా కుమారసంభవంలో వర్ణించిన పెండ్లి ఆచారాలు, సంప్రదాయాలు మైథిలుల ఆచారాలుగా వున్నాయి. అది ఇప్పటికీ చెక్కుచెదరకుండా అట్లాగే నిల్చివున్నాయి. ఇది గ్రంథస్థమైన సాక్ష్యం. మైథిలులలో పెండ్లికొడుకు, వివాహానంతరం అత్తవారి ఇంటిలో ఒక సంవత్సరంపాటు నిల్చివుంటాడు. ఈ ఆచారాన్ని మహాకవి, కవికుల గురువుఅయిన కాళిదాసు కుమారసంభవంలో శివపార్వతుల వివాహసందర్భంలో వివరించి వున్నాడు.

ప్రఖ్యాత ధర్మశాస్త్రవేత్త; ఒకప్పుడు పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎల్. కే. ఝా, మహాకవినిగూర్చిన ఈ సిద్ధాంతాన్ని వివరిస్తూ ఇట్లా అన్నారు. "కాళిదాసు మైథిలుడేకాదు. మైథిల బ్రాహ్మణుడు. ఎందుచేతనంటే పైన పేర్కొనబడి, కవికుల గురువు చేత వర్ణింపబడిన ఆచారం మైథిలులలో బ్రాహ్మణులలోనే వుంది. మరి ఇంకొకులం వారిలో లేదు."

మిథిలా రాజ్యం అన్న ఇప్పటి ఉత్తర బీహారు. ఇప్పటికీ గూడా అక్కడ, దర్భంగాలో కాళిదాస చౌపది (కాళిదాస కలాశాల) అన్నది వుంది. ఇది ఇప్పటిదికాదు. అనాదిగా వుంది.

అంతేగాక మహాకవి దినమూ తన ప్రార్థనల చేత పునీతం చేసుకున్న దేవాలయం గూడా వుంది. అది కవులనాది ఒడ్డున వుంది.

మహాకవిని గూర్చిన వ్యవస్థ అట్లా ఉత్తర బీహారులో ఇప్పటికీ శాశ్వతమై నిల్చివుంది.

ఇప్పుడు మైథిలులైన పండితులు తమ వాదాన్ని నిల్చుకోడానికి ఇంకో ప్రతిపత్తిని గూడా చూపుతున్నారు. "చౌపది" అన్నది ప్రాకృతశబ్దం. 'చతుష్పది' అనే సంస్కృత శబ్దానికి అది వికృతి. ఆ శబ్ద అర్థం-నాలుగు వేదములు ఎక్కడ బోధింపబడునో అది అని అందువల్ల దర్భంగా రికార్డులలో కన్నిస్తున్న "కాళిదాస చౌపది" శబ్దం ఇట్లా సాముఖ్యం కలది అవుతున్నది.

అయితే కొంతమంది పండితులు ఈ నిశ్చయంపై ఇంకా పరిశోధన జరిగవలసి వున్నదని, కాళిదాసు నామధేయులు ఒక్కరు గాక చాలా మంది వుండటమే ఇందుకు కారణమని అంటున్నారు.

పరిశ్రమల కేంద్ర సలహా మండలి

వాణిజ్య పరిశ్రమలమంత్రి అధ్యక్షుడుగా పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, జులై 12: పరిశ్రమల కేంద్ర సలహామండలి వాణిజ్య పరిశ్రమల మంత్రి అధ్యక్షుడుగాను, పారిశ్రామిక యజమానులు, ఉద్యోగులు, వినియోగదారులు, ఉత్పత్తిదారులు ప్రాతినిధ్యం వహించే 25 మంది సభ్యులతోను పునర్వ్యవస్థీకరించబడ్డది.

కొత్తగా ఏర్పాటైన యీ మండలి 1963 జులై 5 నుంచి రెండు సంవత్సరాల పాటు పనిచేస్తుంది.

యజమానుల ప్రతినిధులలో ప్రముఖులు జె. ఆర్. డి. తాతా, (బొంబాయి) కె. కే. బిర్లా (కలకత్తా) యస్. బి. ప్రసాద్ (సికింద్రాబాద్) ఉన్నారు.

ఉద్యోగుల ప్రతినిధులలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యస్. ఆర్. వాసవదా ఉన్నారు.

కేరళ పథకానికి స్విస్ సహాయం

న్యూఢిల్లీ, జులై 12: సాంకేతిక సహకార కార్యక్రమం ప్రాతిపదికగా స్విట్జర్లాండు ఫెడరల్ కౌన్సిల్ కేరళలోని వ్యవసాయాభివృద్ధి పథకం ప్రథమదశ మూడు సంవత్సరాలకుగాను 1640000 స్విస్ ఫ్రాంకులను—రు 17.876 లక్షలు—ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. వస్తుందంపై నేడు సంతకాలు జరిగాయి. మున్నార్‌వద్ద 508 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇది అమలు జరుగుతుంది. ప్రథమదశ ఫలితాలు గమనించాక ద్వితీయదశ గురించి ఆలోచిస్తారు.

పశు పోషణకేంద్రం పశు గ్రామకేంద్రం, పశు వైద్యశాల అక్కడ నిర్మింపబడుతాయి. శిక్షణకోర్సులు నిర్వహిస్తారు. ఈ పథకం జయప్రదం కాగలదని స్విస్ రాయబారి శ్రీ జె. ఎ. కటట్ తమ ఆశను వ్యక్తంచేశారు.

జాతివెలి, విభేదాలపై సమితిసంఘం నివేదిక

దక్షిణాఫ్రికా పోర్చుగల్‌లపై తీవ్ర చర్యలకు అమెరికా వ్యతిరేకత

జినీవా, జులై 13

దక్షిణాఫ్రికా జాతివెలివిధానాన్ని న్యాయసమ్మతమని పేర్కొనే ఒక మునాయిదా ప్రకటనను సమితి సాంఘిక, ఆర్థికమండలి ఆమోదించింది.

దక్షిణాఫ్రికా జాతివెలివిధానమూ, పోర్చుగల్సు స్వాధీనములోని ఆఫ్రికన్ ప్రాంతాలలో పరిస్థితీ, ప్రపంచశాంతికి ప్రమాదకరంగా ఉన్నవనీ, కనుక సాధ్యమైనంత త్వరలో తగు చర్య తీసుకోవాలనీ 32 స్వతంత్ర ఆఫ్రికన్ దేశాలు భద్రతామండలిని కోరాయి.

భద్రతామండలిలో దక్షిణాఫ్రికా, పోర్చుగల్సుపై పూర్తి ఆంక్షలు విధించాలనిగానీ, ఆ దేశాలను సమితినుంచి బహిష్కరించాలనిగానీ వచ్చే తీర్మానాలను అమెరికా వ్యతిరేకిస్తుందని ఆదేశపు ప్రతినిధి ఒకరు సూచించారు.

శాంతియుతమార్గాన దక్షిణాఫ్రికాలోని జాతివెలి విధానాన్ని నిరసించివేయటం సాధ్యంకాకపోతే, ఆఫ్రికన్‌దేశాలకు బలప్రయోగానికి దిగటంతప్ప గత్యంతరం ఉండదని గినీ విదేశాంగమంత్రి అన్నారు.

సమితి సాంఘిక ఆర్థికమండలి సమావేశం నిన్న నిక్కడ జరిగింది. 18 దేశాల ప్రతినిధులు హాజరైనారు. వీరు ఆమోదించిన ముసాయిదాప్రకటనలో పది అంశాలున్నాయి. ప్రపంచంలో ఎక్కడా జాతి విభేదం న్యాయసమ్మతం కారాదనేది వీటిలో ఒకటి.

జాతివెలి విధానం దానికి గురిఅయ్యే వారికే కాక, దానిని ఆచరణలో పెట్టేవారికి కూడా హానికరమనీ, ప్రపంచశాంతికే అది ప్రమాదకరమనీ ఈ ప్రకటనలో పొందుపరచబడ్డది.

స్వతంత్ర ఆఫ్రికన్‌దేశాల అభ్యర్థన

స్వతంత్ర ఆఫ్రికన్‌దేశాలు 32 భద్రతామండలికి మొన్న ప్రాసిన రెండు జాబులూ నిన్న మండలి పత్రాలుగా ప్రచురితమైనాయి. దక్షిణాఫ్రికాకు సంబంధించిన జాబులో వారు ఇట్లా కోరారు: సర్వప్రతినిధిసభ, భద్రతామండలి చేసిన వివిధ తీర్మానాలను దక్షిణాఫ్రికా ఎంతమాత్రం ఖాతరుచేయలేదు కాబట్టి ఈ సందర్భంలో ఒక పరిష్కార మార్గం కనుగొనేందుకు వలసినచర్య తీసుకోవలెనని కోరుతున్నాము.

పోర్చుగల్లుకు సంబంధించిన జాబులో ఇట్లా ఉంది: పోర్చుగల్లు ఆధీనంలో ఉన్న ఆఫ్రికన్ ప్రాంతాలు కొన్నిటిలో ఒకవిధమైన యుద్ధపరిస్థితి ఉన్నది. ఆఫ్రికా ఆఫ్రికా ఖండంలో శాంతిభద్రతలకు భంగం కలగటమేకాక, ప్రపంచ శాంతిభద్రతలకు ప్రమాదం ఏర్పడుతోంది.

ఈ జాబులపై సంతకాలుచేసిన దేశాలు: అల్జీరియా, బురుండీ, కామెరూన్, కేంద్ర ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, కాంగో, కాంగో రిపబ్లిక్, దహోమీ, ఎథియోపియా, ఘనా, గబాన్, గినీ, ఐవరీకోస్ట్, కెన్యా, లిబీరియా, లిబియా, మడగాస్కర్, మాలి, మారిటేనియా, మొరాక్కో, నైగర్, నైజీరియా, రువాండా, సెనెగాల్, సియెర్రాలియోనీ, సోమాలియా, సూడాన్, టాంగనీకా, టోగో, ట్యునీసియా, ఉగాండా, ఐక్య అరబ్బు రిపబ్లిక్కు, అప్పర్ వోల్టా.

మేనెలలో లజీస్‌లబాబాలో జరిగిన ఆఫ్రికాదేశాల అధినాయక సమావేశం నిర్ణయాన్ని అనుసరించి ఈ దేశాలు ఈ వినికి పూనుకొన్నాయి. ఈ రెండు ఉత్తరాలలోను ఆ సమావేశం గురించి ప్రస్తావనలు ఉన్నాయి.

ఈ నెల భద్రతామండలి అధ్యక్షుడైన మొరాక్కో ప్రతినిధి అహ్మద్ బెన్‌హీమా మండలి సభ్యులు సహచరులతో సంప్రతింపులు ప్రారంభించారు.

అమెరికా వైఖరి

ఈ ప్రయత్నం మందర్భంలోనే సమితి అమెరికా ప్రతినిధివర్గం ప్రతినిధి ఒకరు తమ దేశం అవలంబించే వైఖరి ఏమిటో వివరించారు. ఆయా చర్యలను వ్యతిరేకించటం అంటే తాము వీటోను ఉపయోగిస్తారని అర్థంచెప్పుకోనవసరం లేదనికూడా ఆయన అన్నారు. మండలిలో ఇంతవరకూ వీటో హక్కును వినియోగించుకోనిది అమెరికా ఒక్కటేనికూడా ఆయన వివరించారు.

ఏదైనా తీర్మానం మండలి ఆమోదం పొందాలంటే దానికి అనుకూలంగా 7 ఓట్లు పడాలి. దానితోపాటు శాశ్వతసభ్యత్వంగల 5 దేశాల ఆమోదం ఉండాలి. ఈ పందర్భంలో 7 అనుకూలపు ఓటు దాటిపోయిన్నని అమెరికా అభిప్రాయంగా కనిపిస్తోంది.

గినీ ఆశ

గినీ విదేశాంగమంత్రి టీవోగ్వే జాతివెలి విషయానికి సంబంధించిన సమితి ఉపసంఘం అధ్యక్షునికి ప్రాసిన లేఖలో ఇంకా ఇట్లా తెలియజేశారు: ఆఫ్రికన్‌దేశాల కోరికప్రకారం జాతి వెలిమీద భద్రతామండలి జరుపబోయే చర్చ కట్టుకడపటి శాంతియుత ప్రయత్నం కాగలదని, ప్రపంచానికీ, ఈ మహాసంస్థకూ పెద్ద సవాలుగా పరిణమించిన ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారంఅయిపోతుందని ఆశిస్తున్నాము.

దక్షిణాఫ్రికా ఎటువంటి ఆయుధాలనూ సంపాదించకపోవటం మొట్టమొదట చేయవలసిన పని అనీ, దానితోపాటు అక్కడి ప్రజలను అణిచివేయటానికి ఆ ప్రభుత్వానికి లోబడుగం ఏ సహాయమూ చేయరదనీ కూడా ఆయన తెలిపారు.

ఆఫ్రికన్ సంస్థలమధ్య సయోధ్య

దక్షిణాఫ్రికా జాతీయసంస్థలైన పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసులమధ్య సయోధ్యకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దక్షిణాఫ్రికా ప్రభుత్వపు జాతివెలి విధానాన్ని సమష్టిగా ఎదుర్కొనే ఉద్దేశంతోనే ఈ ప్రయత్నం ప్రారంభం అయింది.

పోర్చుగల్ దక్షిణ ఆఫ్రికాల వ్యవహారం

ఆఫ్రికారాజ్యాల వైఖరిపై పాశ్చాత్యులకు సంకటం

ఐక్యరాజ్యసమితి, జులై 13: దక్షిణ ఆఫ్రికా పోర్చుగీలబహిష్కరణ వ్యవహారంతో ఆఫ్రికారాజ్యాలు మొండిపట్టు పట్టకపోయినప్పటికీ, అంతకంటే కొంచెం మార్దవమైన ప్రతిపాదనలను ఆ దేశాలు చేయవచ్చునని సమితిలోని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

దక్షిణ ఆఫ్రికాను పోర్చుగల్సు సమితిలోనుంచి వెలివేయవలసిందన్న తీర్మానాన్ని ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించేపక్షంలో బ్రిటన్, ఫ్రాన్సులు భద్రతామండలిలో ఆ తీర్మానాన్ని "వీటో" చేస్తాయి. ఆ రాజ్యాలు అందుకు నిశ్చయించుకున్నాయి. అమెరికా గూడా యిదే వైఖరిని అవలంబిస్తున్నా, పరిస్థితి అంతకారాదని, మండలిలో 7 ఓట్లు తమకు లభించగలవని అమెరికా వర్గాలవారు భావిస్తున్నారు.

కాని ఇప్పుడు పాశ్చాత్యరాజ్యాలు చీకాకు పరుస్తున్న విషయం ఇది కాదు దక్షిణాఫ్రికా పోర్చుగల్ దేశాల వెలి కోసంకంటా, ఆఫ్రికా దేశాలుగనుక, ఆ రెండుదేశాలకు ఆయుధాలను సప్లయి చేయవద్దని, పరిమితమైన ఆంక్షలు విధించాలని కోరేపక్షంలో, సభ్యరాజ్యాలు, బహిష్కరణ తీర్మానం పరిధిదాటకన్నా ఇరుకున పడిపోవడం జరుగుతుందని సమితివర్గాలు భావిస్తున్నారు.

ముఖ్యంగా ఇట్టి "మార్దవ"మైన తీర్మానం అమెరికాను ఎక్కువ ఇరుకునపెట్టగలదంటున్నారు.

బహిష్కరణ తీర్మానాన్నితెస్తే, అభిప్రాయ ఓటు ఇప్పుడు ఇట్టి ఆంక్షల తీర్మానాన్నితెస్తే భద్రతామండలిలో ఆఫ్రికారాజ్యాలకు లభించగలదని అంతా అనుకుంటున్నారు.

భద్రతామండలిలో ఏ తీర్మానం వెగ్గా నాన్నా 7 ఓట్లు రావాలి. అని వస్తాయి అనుకుంటున్నారు.

పూర్వం ఎప్పుడైనా తమకు ఇష్టంలేని తీర్మానాలు వచ్చినట్లయితే, ఆ తీర్మానానికు 7 ఓట్లు రాకుండా, తాము అంతాగాక, కనీసం ఒక్క అమెరికాయేగాని తటస్థంగా వుండిపోవడం, అట్లా ఆతీర్మానాన్ని ఓడించి, తమకు నిందరాకుండా చేసుకోవడం జరుగుతూ వుండేది. ఇప్పుడు అట్లా జరగడం కష్టం అని పరిశీలకులు అంటున్నారు.

నెహ్రూతో త్రిపుర ముఖ్యమంత్రి గోష్ఠి

న్యూఢిల్లీ, జులై 13: త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ ఇవాళ ప్రధానమంత్రి నెహ్రూను సందర్శించారు. ఈశాన్య రాష్ట్రాలలోని కాందిశీకుల వలసనిషయం చర్చించినట్లు తెలిసింది.

ఎగుమతుల పరపతి హామీలకు కార్పొరేషన్

ఏర్పాటుకు ఎగుమతి ఆర్థిక సహాయ పరిశీలక బృందం సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 12: ఎగుమతుల ఆర్థిక సహాయరంగంలో యిప్పుడు పనిచేస్తున్న సంస్థల కార్యకలాపాలను సమన్వయపరచేందుకు మరికొంత అదనపు సహాయంచేసే నిమిత్తం ఎగుమతులకు పరపతి, హామీలిచ్చే ఒకసంస్థ (కార్పొరేషన్)ను నెలకొల్పనని, ఎగుమతుల ఆర్థిక సహాయానికి సంబంధించిన పరిశీలక బృందం సిఫార్సు చేసింది.

కేంద్రవాణిజ్య పరిశ్రమలశాఖ క్రిందటి సంవత్సరం యీ బృందాన్ని నియమించింది.

భారత పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షుడు శ్రీ కె. పి. మ్యాత్రానీ నాయకత్వాన ఏర్పాటుచేయబడిన యీ బృందం, భారత ఎగుమతి వ్యాపారాభివృద్ధికి దేశంలో గల పరపతి పదుపాయాలను సమీక్షించి, యిప్పుడు పనిచేస్తున్న ఆర్థిక సంస్థలను పటిష్ఠంచేయటానికి, అదనపు సహాయం చేయటానికి తగు చర్యలను సూచించవలసినదిగా కోరటం జరిగింది.

ఇప్పుడు కొత్తగా నెలకొల్పదలచిన సంస్థ (కార్పొరేషన్) ఈ క్రిందివిధులు నిర్వర్తించాలని యీ బృందం సూచించినట్లు తెలుస్తున్నది. (1) ప్రస్తుతం ఎగుమతి ప్రమాదాల భీమానందు నిర్వహిస్తున్న ఎగుమతి ప్రమాద భీమా పథకాలకు నిర్వహణ చేయటం. (2) దేశంలో ఎగుమతి పరపతి విధానంలో ఒక నిర్దిష్ట తోడ్పాటు నందించే ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు ఆమోదింపబడుతూ ఉండే హామీ పథకాలను నిర్వహించటం, (3) ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన అదనపు పరపతి సదుపాయాలను కల్పించటం.

ఎగుమతుల అభివృద్ధి యంత్రాంగానికి సూతన దృక్పథంతోగూడిన ఎగుమతుల పరపతిసంస్థ అత్యావశ్యక మైనదిగా ప్రసంవ్యాప్తంగా గుర్తించబడినట్లు ఈ బృందం, తమ నివేదికలో పేర్కొన్నది.

అనేకదేశాల్లో ఎగుమతి ఆర్థిక సహాయ సంస్థలు వివిధంగా పనిచేస్తున్నవనీ తాము పరిశీలించామనీ, తమఎగుమతివ్యాపారాభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు అభివృద్ధిచేయటానికి, ప్రత్యేకమైన తమ స్వంతసంస్థలు వాటికి అమరికున్నాయనీ, నేడిక్కడ జారీ చేయబడిన యీ నివేదికలో యీ బృందం తెలియజేసింది. ప్రపంచ విపణిలో భారత ఎగుమతి వ్యాపారమ్ములు పెంపొందించవలంటే వారికిగూడా అదేవిధమైన వసదుపాయాలుండాలని యీ నివేదిక సూచించింది.

ఈ కార్పొరేషన్‌ను ఒక చట్టంద్వారా ఏర్పాటు చేయాలని సూచిస్తూ కనీసం మొదటో కొంతకాలం పరకా నా ప్రభుత్వమే దీనికి యాజమాన్యం వహించాలని యీ బృందం సిఫార్సు చేసింది. ఈ కార్పొరేషన్‌కు రు 10 కోట్ల మూలధనం ఉండాలనిగూడా యీ పరిశీలకబృందం సూచించింది.

ఎగుమతి ప్రమాదాల భీమా కార్పొరేషన్‌ను యీ కార్పొరేషన్‌లో లీనం చేయాలని యింకో సిఫార్సు చేసింది.

టెండరు నోటీసు నం. 2/68-64.

ప్రొహిబిషన్ డిపార్టుమెంటు - ఆంధ్రప్రదేశ్

1. ఈ కింద కుటుంబాలకు చెందిన వారికు గాను ఖాళీగా వున్న టెండర్లు వారాంగల్ నగర్ కుడికాలువ మైలు 34/4 నుండి 35/0 మధ్య త్రవ్వుట రు. 4,500 12 మాసములు తేదీ 16-8-63 ది. సాయంత్రం 4 గం. వరకు తీసుకోవబడును.

పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	టెండర్ ఫారముల వెల	పని పూర్తి చేయు కాలము
	రు.		రు.	రు.	
కరీంనగర్ జిల్లా: కరీంనగర్ జిల్లా మంథని గ్రామ రక్షణార్థం గోదావరి వరద నిరోధకట్ట నిర్మాణము చేయుట ...	1,67,800	ఎల్. ఎస్.	4,195	12-24	ఒక సంవత్సరము

1. టెండర్లు ది 30-7-63 మ॥ గం॥ 3-00 (I. S. T.) తీసుకోబడి అదే దినము గం॥ 3-30 (I. S. T.) తెరువబడును.
2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది 25-7-63 నుండి 29-7-63 వరకు ఆఫీసు పనిచేయుకాలములో (పెలవుదినములు మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంకు లేక ట్రెజరీ చలానాద్వారా చెల్లించవలెను. ఎట్టి పరిస్థితులోనైనా వాపసు ఇవ్వబడదు.
3. ఇన్‌కంటాక్సు సేల్స్‌టాక్సు పర్మ

టిబెట్‌తో పాక్ వ్యాపారం

చైనాకు సరుకు సరఫరా

ధఫులా, జులై 12: చైనాకు అవసరమైన అతిముఖ్యమైన సరుకుల్ను పాకిస్తాన్ టిబెట్‌కు సరఫరా చేస్తున్నది.

తక్షకోట, గమీనా, గార్‌టోక్ మార్కెట్ల నుంచి ఉన్నిని ఈ వస్తువులకు బదులుగా చైనా ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాలకు పంపిస్తున్నది.

పూర్వం ఈ మార్కెట్లలో భారత వ్యాపారులు, నేపాలీ వ్యాపారులు వ్యాపారం చేస్తూ ఉండేవారు. ఇప్పుడు కమ్యూనిస్టులు ఈ వర్తకులను అక్కడికి చేరనీయడంలేదు.

టిబెట్టులో వ్యాపారం చేస్తున్న నేపాలీలను చైనా వూరికే హింసిస్తున్నది. అందులో ఎవరైనా భారతదేశం ద్రవ్యాన్ని కోరితే వారిని బాధిస్తున్నది. చైనా తన సొమ్ము ఇచ్చే బలవంతంగా నేపాలీలతో వ్యాపారం చేస్తున్నది.

తక్షకోటనుంచి వచ్చిన నేపాలీ వర్తకులు చెబుతున్నదాన్నిబట్టి, చైనా కమ్యూనిస్టులు వారివద్ద ఉన్నిని బలవంతంగా లాక్కుంటున్నట్లు తెలుస్తున్నది. అంతేగాక, పనికిమాలిన పిచ్చివేషాలతో ఈ కమ్యూనిస్టులు తమ సైన్యానికి భోజనంకోసం గొర్రెలు మొదలైన వాటిని టిబెటన్‌ల దగ్గరనుంచి లాక్కుంటున్నట్లు గూడా వీరు తెలియజేస్తున్నారు.

తక్షకోట ప్రాంతంలో చైనా పెద్ద సైన్యాన్ని నిల్పి ఉంచినట్లుగూడా ఈ వర్తకులు చెబుతున్నారు. ఇప్పుడు టిబెట్టులో గొర్రెల పెంపకం కష్టమైపోతున్నదని, చైనా వేళ్లల్లో టిబెటన్‌లు మహా బాధపడుతున్నారని గూడా వారు తెలియజేస్తున్నారు.

పంచాయతీల రద్దు

హైదరాబాద్, జులై 12: నందిగామ తాలూకా పోలు పంచాయతీని, గుడివాడ తాలూకా ప్రకిరాల పంచాయతీని జులై 15 తేదీన రద్దుచేసి 1964 జనవరి 15 న పునర్నిర్మాణంచేయాలని కృష్ణాజిల్లా కలెక్టరు పుత్తరువులు చేశారు.

రష్యాలో భారత విమాన బలసేనానిపని సఫలం

పర్యటన జయప్రదంగా సాగినట్లు భారత రాయబారికార్యాలయం ప్రకటన

మాస్కో, జులై 13:

రష్యాలో భారత విమానబలాధిపతి పర్యటనం సఫలమైందని మాస్కోలోని భారత రాయబారికార్యాలయంవారు నిన్న ఒక ప్రకటన చేశారు. రేపటితో ఈ పర్యటన పూర్తి అవుతుంది.

నిన్న రష్యా విమానబల సర్వసేనాని మార్షల్ కాన్‌స్టాంటైన్ వర్సిక్ భారతవిమాన బలాధిపతి ఎయిర్ మార్షల్ ఏ. ఎం. ఇంజనీరుకు విందు చేశారు. ఈ విందులో ఉభయదేశాలకు సరస్సుర శుభాభినందనలు పరస్పరం అందజేసుకోబడినవి.

ఎయిర్ మార్షల్ ఇంజనీర్ రష్యాలో విమాన శిక్షణ కేంద్రాలను, విమాన కర్మాగారాలను దర్శించారు. అవి ఆయనకు బాగా నచ్చినట్లు తెలుస్తున్నది.

మాస్కోలోచైనా రష్యనుంచి నాలుగురుగురుగా ఉండగా, ఎయిర్‌మార్షల్ ఇంజనీరు తన యాత్ర సాగించడం, భారత దేశంతో రష్యా తన సంబంధాలను దృఢతరంగా ఉంచుకోడానికి నిరాడంబరంగా ప్రయత్నం చేస్తున్నదీ వ్యక్తం అవుతున్నదని పాశ్చాత్య రాజ్య దౌత్య వర్గాలవారు భావిస్తున్నారు. త్వరలోనే భారత్‌నుంచి రక్షణ సామగ్రుల కొనుగోలుకోసం ఒక ప్రతినిధివర్గం ఇక్కడకు రాబోవడంగూడా గమనించదగిన విషయంగా వారు భావిస్తున్నారు.

లండన్‌కు జనరల్ చౌదరీ ప్రయాణం

ఇది ఇట్లా ఉండగా భారత సర్వసేనాని జనరల్ చౌధురీ అమెరికాకు ప్రయాణం పెట్టుకొని ఢిల్లీనుంచి లండన్‌కు నిన్న బయలుదేరి వెళ్ళారు. లండన్‌మీదుగా ఆయన అమెరికా చేరుకుంటారు. పాలం విమానాశ్రయంలో ఆయనకు లెఫ్టినెంట్ జనరల్ ఎం. ఎస్. వ్లాడియా, లెఫ్టినెంట్ జనరల్ పాతిసాగర్, మేజర్ జనరల్ భగవతిసింగ్, శ్రీమతి చౌధురి వీడ్కోలు ఇచ్చారు.

జనరల్ చౌధురితో గూడా మేజర్ జనరల్ సుబ్రానియా, బ్రిగేడియర్ చిత్రాలు గూడా బయలుదేరవలసి వున్నదిగాని, వారు రేపు బయలుదేరుతున్నారు. వారు ఆయన్ను లండన్‌లో కలుసుకుంటారు. అక్కడినుంచి అంతాకలిసి అమెరికాకు బయలుదేరి వెడతారు.

ప్రకాశంగారిపై ముఖ్యమంత్రి భక్తి

ఆంధ్ర ప్రజాపార్టీ కార్యదర్శి విమర్శ

హైదరాబాద్, జులై 12: కేంద్రప్రభుత్వము తాము సిఫార్సుచేసినా ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు కు బిరుదుఇవ్వ నిరాకరించిందని ఆరోపించిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రకేసరి స్మారకచిహ్నం నెలకొల్పడానికి చేసిన యత్నము ఎంతవరకు ఫలించిందో చెప్పవలసి వుంటుందని ఆంధ్ర ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ ఇ. భవానీ ప్రసాద్ ఒక ప్రకటనలో ఇలు పుతున్నారు.

శ్రీ భవానీప్రసాద్ ఇల్లా తెలుపుతున్నారు: "ఆంధ్రకేసరి అన్నమించివున్నపుడు ఇప్పటి ముఖ్యమంత్రి నదచేసి పాతిక లక్షలు వారి స్మారక చిహ్నం కోసం ప్రోగుచేయాలని తీర్మానించి ఒక సంఘాన్ని నియమించారు. మరి ఆ సంఘం ఏమి సాధించినదీ ముఖ్యమంత్రి చెప్పాలి. అంతేగాదు. ఆంధ్ర కేసరి అస్థికలు ఏ నదిలోను కలపకుండా అందుబడిపోట స్మశానంలో అల్లాగే వుంచారని కొన్ని వీడ్కలు తరువాత మేము దృష్టికి తెచ్చేవరకు వారికి పట్టలేదు. ఈ ప్రభుత్వము వచ్చాక ఒకనాడు కాకీలో కలిపించారు.

పూర్వ మంత్రివర్గము వారు రేపిల్ల భారతికి తగువున్న స్థానంలో ఆంధ్ర కేసరి కలా నిగ్రహాన్ని స్థాపిస్తామన్నారు. దాని అతీగతీ ఏమైనదీ తెలియదు అంతేగాదు నరసారావుపేటలో ఆంధ్రకేసరినిగ్రహాన్ని స్థాపిస్తామని పురపాలక సంఘంవారు అడుగగా ప్రభుత్వమువారు వల్లకాదన్నారని మా ప్రజాపార్టీ కార్యకర్తలు ఫిర్యాదుచేశారు. కొత్తగూడెంలో తయారైన ప్రతిష్టకు సిద్ధముగావున్న ఒక నిగ్రహమునకు అనుమతి లభించక అది అల్లాగే వున్నదని ఆ సంగతిగూర్చి ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ముఖ్యమంత్రికి వ్రాసిన సంగతి జ్ఞాపకము వుండేవుంటుంది. అదుల్ల కేంద్రప్రభుత్వాన్ని విమర్శించేముందు ముఖ్యమంత్రి ఆత్మపరిశీలన చేసుకొని తమ కర్తవ్య నిర్వహణకు, వారి స్మృతి స్థాపనకు చర్య తీసుకోవడానికి పూనుకోవాలని కోరుతున్నాను."

విదేశాలతో వ్యాపారంలో రహస్యపు కమిషన్లు

కలకత్తా వ్యాపారి ఇల్లు, కార్యాలయాలు సోదా

కలకత్తా, జులై 13:

విదేశీ ద్రవ్యం డైరెక్టరేటు ఉద్యోగులు కలకత్తాలో ఒక పెద్దవ్యాపారి ఇంటిని కార్యాలయాలను సోదా చేసిన ఫలితంగా ఆ వ్యాపారి ఏవిధంగా పెద్దపెద్ద మొత్తాలను అమెరికా బ్యాంకులలోను బ్రిటన్‌లోని బ్యాంకులలోను నిల్వ చేసుకోగల్గింది వెల్లడిచేసే రహస్య పత్రాలుచాలా లభ్యమైనట్లు తెలుస్తున్నది.

తమ అందిన రహస్య సమాచారం ఆధారంగా ఈ రెడైరెక్టరేట్ తాలూకు అధికారులు డిప్యూటీ డైరెక్టరు శ్రీ చక్రవర్తి నాయకత్వాన, ఈ వ్యాపారస్థుని తాలూకు మూడు వ్యాపార సంస్థలను, ఇంటిని గూడా సోదా చేశారు. ఈ ఫరమ్‌లలోను ఆ వ్యాపారి డైరెక్టరుగా ఉంటున్నాడు.

డైరెక్టరు రేటు వారు అందజేస్తున్న సమాచారాన్నిబట్టి ఈ మూడు ఫరంలో విదేశాలతో వ్యాపారం చేస్తున్నాయి. ముఖ్యమైన వ్యాపారం మాంగనీసు ఎగుమతికి సంబంధించింది. బాధ్యరు పద్ధతిని ఈ వ్యాపారం సాగిస్తూ, ఈ ఫరంలు, ఆ ఇతర దేశాలనుంచి ఉక్కు సామగ్రులను దిగుమతి చేసుకొని ఆదిగుమతిమీద కొంత కమిషన్‌ను సంపాయిస్తున్నాయి. ఈ కమిషన్ వ్యవహారం ఎంతో రహస్యంగా ఉంచబడుతూవుంది. ఇప్పుడు ఈ 'ఫరము' ల మీదనే విదేశీ ద్రవ్య నిబంధనలను వ్యతిరేకించినట్లు అనుమానం మీద దాడి, సోదా జరుపబడింది. రహస్య పత్రాలు, వ్యవహార పత్రాలు స్వాధీనపరుచుకోబడినాయి.

ఈ దొరికిన కాగితాలుబట్టి, ఈ వ్యాపారస్థునిపేర అమెరికన్ డాలర్లలోను, బ్రిటిష్ పౌనులలోను పెద్ద పెద్ద మొత్తాలు ఆ దేశాల బ్యాంకులలో నిల్వ ఉన్నట్లు తేలిందని కూడా ఈ డైరెక్టరేటు అందజేస్తున్న సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

అమెరికన్, బ్రిటిష్ వ్యాపారులు ఇచ్చిన రహస్యపు కమిషన్‌ల మూలంగా, ఈ మొత్తాలు ఇట్లా నిల్వకూడినట్లు గూడా పేర్కొనబడుతున్నది.

ఇట్లా ఈ వర్తకుడు ఆ దేశాలలోని బ్యాంకులలో దాచుకున్న మొత్తం ఈ విధంగా వుంది: (1) అమెరికా బ్యాంకులలో నిల్వ 2 లక్షల డాలర్లకుపైగా. (2) బ్రిటన్‌లోని బ్యాంకుల్లో—16 వేల పౌనులకు పైగా. విదేశీ ద్రవ్యం చట్టం ప్రకారం ఈ మొత్తాలను ఆర్జించిన మూడు నెలలోగా భారత్‌కు చేరవేయలసివుంది.

ప్రస్తుతం ఫరముల తాలూకు పుస్తకాలు, పత్రాలు పరిశీలన చేయబడుతున్నాయి.

ప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయాలు

మొరార్జీతో ప్రత్యర్థి వర్గం చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 13: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గ నాయకులు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, నల్లూరి బసవరాజు, పిడతల రంగారెడ్డి, ఎస్. బి. పి. పట్టాభి రామారావు, మంతెన వెంకట్రాజు, పెమ్మరాజు వెంకటరావు (పి. సి. సి. ప్రధాన కార్యదర్శి) నేడు కేంద్ర ఆర్థికమంత్రి, కాంగ్రెస్ అధిష్టాన వర్గ సభ్యుడు అయిన శ్రీ మొరార్జీదేశాయిని ఇక్కడ రాజభవన్‌లో కలుసుకొని ఇరువది నిమిషాలపాటు సంభాషణలు జరిపారు. ఈ నాయకులు ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ పరిస్థితిని గురించి శ్రీ మొరార్జీకి విన్నవించినట్లు తెలుస్తున్నది.

మురికివాడల నిర్మూలన పథకం

రాష్ట్రాలకు రు 1600 కోట్ల కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జులై 10: 1956 లో ప్రారంభించబడిన మురికివాడల నిర్మూలన పథకంకింద, కేంద్ర కార్యకలాపములు, గృహనిర్మాణము, పునరావాసశాఖ యీ సంవత్సరం మార్చి 31 వరకు రాష్ట్రాలకు మొత్తం రు 1593 లక్షల 81 వేల సాయం అందచేసింది. జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతము మాత్రం యిందులో చేరి ఉండలేదు.

ఈక్వెడార్‌కు రాజ్యాంగ పరిపత్తు

సైనికవర్గ నిర్ణయం

గయాక్విల్ (ఈక్వెడార్), జులై 13: ఈక్వెడార్‌లో కొత్తగా అధికారంలోకి వచ్చిన సైనికవర్గం దేశానికి కొత్త రాజ్యాంగాన్ని నిర్మించేందుకు, కొత్త అధ్యక్షుణ్ణి నిర్మాణంచేసేందుకు రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచడానికి నిశ్చయించుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీని బహిష్కరించారు.

అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ పాలకులు 22 మందిని అరెస్టుచేశారు. ఈ అరెస్టులన్నీ క్విటోపట్టణంలో జరిగాయి అందులో అధికులు కమ్యూనిస్టులు.

అరెస్టయినవారిలో పెద్దో జార్జిదేవా ప్రభృతులు గూడా వున్నారు.

కోర్టులో భర్తను కాల్చిచంపిన స్త్రీ

మొగుణ్ణి కొట్టి మొరపెట్టుకున్న ఉదంతం

అంకారా, జూలై 12:—

భర్త, తన భార్య ఎడమ చేతిని నరికివేయలేదని ఇక్కడి ఒక న్యాయస్థానం మొన్న తీర్పు చెప్పిన మీదట ఆ కోపాన్ని అణచుకొనలేక పోయిన 20 ఏళ్ల ప్రాయంగల ఆ యువతి తన చేతి సంచిలోనుంచి తటాలున పిస్తోలు తీసి, కోర్టులో అంతా చూస్తూ ఉండగానే తన భర్తను కాల్చి చంపివేసింది.

ఆ యువతి తన చేతిని లానే కోసివేసుకొని ఆ నేరాన్ని తనపై మోపిందన్న భర్త వాదాన్నా లాన్ని న్యాయస్థానం ఆమోదించింది.

నిర్ణీతకాలంలో ప్రాజెక్టులు నిర్మించకపోతే లైసెన్సులు రద్దు

రిపబ్లిక్ ఫోర్జికర్మాగారం శంకుస్థాపనోత్సవంలో మొరార్జీ ప్రకటన

హైదరాబాదు, జులై 14: "నిర్ణీత కాలంలో ప్రాజెక్టులను నిర్మించకలేకపోతే అటువంటి వారికి ఇచ్చివున్న లైసెన్సులను రద్దుచేయడమే ప్రభుత్వ విధానమని కేంద్రఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి వెల్లడించారు. పిరుదులల్లా అనేక లైసెన్సులను రద్దుచేసినట్లుకూడా తెలియజేశారు.

హైదరాబాద్‌లో రిపబ్లిక్‌ఫోర్జి కర్మాగారమునకు శంకుస్థాపనచేస్తూ పుకార్లు, దుష్ప్రచారం మంచిదేగాదని, ఆ ధార్మమైన దోషంచూపితే వంతపించి బహుమానంకూడా ఇస్తామని శ్రీ దేశాయి అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలను ఎక్కువ చేయడానికి కృషిచేస్తున్నందుకు మంత్రివర్గమును ముఖ్యమంత్రిని అభినందిస్తూ, కేంద్రమంత్రి అలాఅన్నారు—"మనుకుబడిన తనము ఏ ఒక్క ప్రాంతానికి పరిమితమై లేనందున భారతదేశంలో ప్రతి రాష్ట్రము అభివృద్ధి కావలసి వుంటుంది. వర్ధమాన దేశాలలో కూడా అభివృద్ధి కావలసిన ప్రాంతాలు వుంటాయి. దేశంలో సమతూకాల పరిశ్రమలు ఏర్పడవలసిన అవసరమున్నా ప్రాంతాలవారీగా పరిశ్రమలను స్థాపించుటము సాధ్యం గాదు. వాతావరణము అన్ని కూలంగా వుండాలి. ప్రారంభములో గిట్టుబాటు వుండాలి. పారిశ్రామికంగా మనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేస్తూ, అభివృద్ధి అయిన రాష్ట్రాలలో మరింత అభివృద్ధిని కొనసాగించాలి. గాని నిలిపివేయకూడదు. ఈ దేశంనుండి పేదరికాన్ని తొలగించడము బ్రహ్మాండమైన పని. దేశం కూడా బ్రహ్మాండమైన దైనందున, ప్రజలకు శక్తి, యుక్తి, భక్తి వున్నందున దీనిని సాధించడము అసాధ్యంకాదు. అందుకోసం అందరు సమిష్టిగా, సహకారంతో పనిచేయాలి."

డాక్టర్ ధర్మతేజా సామర్థ్యము గూర్చి మాట్లాడుతూ డాక్టరు ధర్మతేజా కాపీరైటింగ్‌లో ఆడుగుపెట్టిన తరువాత వాణిజ్యసౌకర్యం పెచ్చిపులో ఆయన ముందజాగా వున్నారన్నారని అయ్యకు అభినందనలకు ఇది ఒక కారణమై పులకవచ్చు అని శ్రీ మొరార్జీ చెప్పారు.

"భారత ప్రభుత్వము వారి నమ్మకతను మూటే ధర్మతేజాను ప్రోత్సహిస్తోంది. వాణిజ్య శాఖల సేకరణలో మేము అనుకున్నదాంకంటే ఎక్కువ మినహాయిస్తే మా ధరంచారు ఢాక్టర్ తేజానుమాచి నేర్చుకొనియైనా అదు పరిశ్రమలను సమర్థవంతముగా నిర్వహించుటకు ఇతర పారిశ్రామిక నేత్రలు కృషిచేయ గలరని ఆశిస్తున్నారు". అని అన్నారు.

"లైసెన్సులు మంజూరుచేసినా ధరభాగుల్లు ప్రాజక్టులను నిర్మించలేకుండా వున్నారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. నిర్ణీతకాలంలో ప్రాజక్టులను నిర్మాణం చేయలేకపోతే వానిని రద్దుచేయడమే ప్రభుత్వవిధానం. నిరుద్యోగులను అనేక లైసెన్సులను రద్దుచేశాం. దేశభద్రతయం సౌభాగ్యము కేవలం భారీ పరిశ్రమలమీదనేగాక మధ్యరకము, లఘు పరిశ్రమలమీద కూడా ఆధారపడివుంది. అవసరమైన ఆర్థికసహాయం చేసి లఘుపరిశ్రమల నిర్మాణానికి సహకరించవలసిందిగా బ్యాంకులను కోరాము. వస్తు రూపంలో మీకు ఇవ్వలేకపోయినా మనిషి నీతి నిజాయితీలబట్టి అదుకోవలసిందిగా సూచించాము." అని మొరార్జీ వెల్లడించారు.

పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన ఆరోపణలని అనుసరించి ఆకిమత్తము చాలా అవసరమని ఆయన చెప్పారు. వాడకముదార్థ పరిశ్రమలు కూడా గమనించాలని పరిశ్రమల యజమానులకు, వారివారికి సలహా ఇచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన వ్యాసములో ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించుటకు లైసెన్సులు ఇచ్చినా కొద్దిమందిమాత్రమే పరిశ్రమలు చేసినందుకు వివరం వెల్లడించారు ఇది శోచనీయమని అటువంటి లైసెన్సులను రద్దుచేయాలని భారతప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ సంజీవరెడ్డి ఇలాఅన్నారు: "ఆంధ్రప్రదేశ్ ఇకముందు సాగడానికి వీలు లేదు. కర్మాగారాలను నిర్మాణంచేయడంలో నిపుణులైనవారికి ప్రారంభిస్తే పరిశ్రమల ప్రారంభించడం లేదా లైసెన్సు పత్రములకోసమని నిష్కర్షగా చెప్పివేయాలి. తాము ప్రారంభించకుండా, ఇతరులు ప్రారంభించుటకు వీలులేకుండా చేయడము మంచిది కాదు.

ఈ రిపబ్లిక్ ఫోర్జి కంపెనీలో మంత్రులబంధువులకు సంబంధము వుందంటూ ప్రభుత్వానికి అందిన ఆకాశరామన్న పుత్తరాలుగూర్చి చెప్పదలచుకున్నాను. అందులో తప్పేమి వుందని విమర్శకులను అడుగుతున్నాను. మంత్రులు చుట్టాలకు సంబంధము వున్నందువలన ఇతరులకు మించి ఏమైనా ప్రయోజనము కలిగిందేమో గమనించాలి. రిపబ్లిక్ ఫోర్జికి ప్రత్యేకతనేమీ చూపలేదు. వారికు కల్పించిన సౌకర్యాలను ఇతరులకు ఇవ్వటానికి కూడా సిద్ధంగా వున్నాను. రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమలు ఏర్పడాలని, ఆంధ్రలో పరిశ్రమల స్థాపకు దేశం అంతటినుంచి పారిశ్రామికవేత్తలు రావాలనేదే నా ఆందోళన. ఆంధ్రలో పరిశ్రమల స్థాపనకు కావలసిన వాతావరణం, ముడిపదార్థాలు, చౌకగా లభించే కార్మికులు వున్నారు.

శాసనసభ్యులలో నొకరైన బొప్పన హనుమంతరావు మేనేజింగ్ డైరెక్టరుగా వున్నారనేది మరొక ఆరోపణ. శాసనసభ్యుడు ఏడ్డైనా కంపెనీలో వాటాలు తీసుకోవడము తప్పా? ఈ ఆరోపణలోని బాధ్యత నాకు బోధపడటంలేదు. నిజాయితీ అయిన రాజకీయ నేత గూడా నిజాయితీగా బ్రతకాలి గదా—లేకపోతే అనీతికి పాల్పడవలసివస్తుంది."

చివరికి శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇల్లా అన్నారు: "ఆకాశరామన్న పుత్తరాలు రద్దు. చట్టపరిధి రాజ్యాంగపరిధి, ధనం వున్నవారు పరిశ్రమలు స్థాపించదలచుకుంటే వారికి కూడా ప్రభుత్వము స్థలం, నీరు, విద్యుచ్ఛక్తిలాంటి సౌకర్యాలను కల్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి పరిశ్రమలను స్థాపించవలసిందిగా మిత్రులకు విజ్ఞప్తి చేస్తూనేవున్నాను. అయితే ఏమీ జరుగలేదు."

ఫోర్జి కర్మాగారమును స్థాపించినందుకు శ్రీ ధర్మతేజాకు కృతజ్ఞత వెల్లడించారు.

రిపబ్లిక్‌ఫోర్జి అధ్యక్షుడు డా॥ ధర్మతేజా స్వాగతమువెచ్చుతూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికరణలో ప్రారంభదశలో వుందని పారిశ్రామిక ధర్మాలకు రవాణా పరికరాలు జీవనాడివని అన్నారు. 'వీనిలో చాలావరకు ఇప్పుడు దిగుమతి చేసుకోవలసి వస్తోంది. ఈ లోపమును తొలగించడానికి రిపబ్లిక్ ఫోర్జి యంత్రశక్తి కృషి చేయగలదు. కాలక్రమేణా ఫౌండ్రీని, వాహనాల వృత్తిని కూడా ప్రారంభించదలచాం" అని డా॥ తేజా వెల్లడించారు.

మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బొప్పన హనుమంతరావు వందనసమర్పణ చేశారు.

ఉపన్యాసాలు

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 21 వరకు ఆంధ్ర సంగీత కళాశాలలో ఉపన్యాసాలు జరుగుతాయి. ఈ ఉపన్యాసాలలో ప్రముఖులు పాల్గొంటారు. ఈ ఉపన్యాసాలకు ప్రవేశం ఉచితం.

లిమికాల్! బరువు తగ్గండి!

బక్కపలచగా వేగుటు మేలా?

ఇప్పుడు బరువును నిరోధించే సురక్షితమైన గుణకరమగు విధానం గలదు □ □ □

Limical

లిమికాల్ అత్యధిక బరువు, దానివల్ల కలిగే కఠిన చిక్కుల పరిష్కారం. **లిమికాల్** అనగా ఏమిటి? **లిమికాల్** పౌడర్ రూపంలోనున్న సంపూర్ణ ఆహారం. బాగా-సరితూకమైన, మంచి పుష్టికరమగు సులువుగా బరువును నిరోధించే మితమైన ఆహారం. వైజ్ఞానికంగా తయారుచేయబడిన **లిమికాల్** యందు అత్యంత శ్రేష్టమైన ప్రొటీన్‌లు, క్రొవ్వు పదార్థములు, కార్బొహైడ్రేట్స్, మరియు విటమిన్‌లు, ఖనిజములు, మీరు బరువు తగ్గుచుండగా మిమ్ములను ఆరోగ్యవంతంగా వుంచే నిమిత్తం సరియైన మోతాదులలో చేర్చబడియున్నవి.

లిమికాల్ మీ ప్రతి దిన ఆహారమునకు బదులు ఉపయుక్తమైనదిగా తయారుచేయబడినది. **లిమికాల్** మూలంగానే లేదా క్రమేణా దాని బదులు తగ్గు కేలరీ భోజనం మార్పువల్లను మీరు వేగంగా బరువు తగ్గగలరు. మీరు ఏవిధంగా కోరుకున్ననూ, **లిమికాల్** మూలంగా మీరు సురక్షితంగాను, సులువుగాను, సుఖంగాను, బరువు తగ్గగలరు.

లిమికాల్ పూర్తిగా మీ ఆకలిని తీర్చును, భోజనకాలముల మధ్య ఆకలిని అరికట్టును. **లిమికాల్** యందు ఆకలిని మందగింపజేసే, ఏ ఓషధి పదార్థములున్ను లేవు.

లిమికాల్వాడి చూచిన ఫలితములు, వారానికి దాదాపు 3 నుంచి 5 పౌనుల వరకూ బరువు తగ్గుదలను తెలిపినవి. ఈ ఆహారం సేవించునపుడు మీ మామూలు దినకృత్యములు జరుపుకుంటూ వుండవచ్చును.



అతి సులభం కూడాను. మీరు చేయవలసింపల్లా ఇంతే; 4 పెద్ద చెంచాల నిండుగా లిమికాల్‌ను ఒక గ్లాసులో పోసి వేసి, కలిపి త్రాగండి. ఎంతో సులభం.

ఆరోగ్యకరమైన ఈ సులభ విధానమున బక్కపలచగా అయిపొండి—మీ డాక్టరుకూడా లిమికాల్‌ను సిఫారసు చేస్తారు.

అరటిపండు మరియు చాకొలెట్ రుచులలో పెద్ద కవిస్తులందరిపద్ధతిలో లభించుచున్నది 'స్లిమ్మింగ్ ఈజ్ సింపిల్,' అనే వివరములు తెలిపే ఉచిత చిన్న పుస్తకము కోసం వ్రాయండి: సరాదాసి కెమికల్స్, పోస్టు బాక్సు నం. 1688, బొంబాయి-1

లిమికాల్ వల్ల, బక్కపలచగాను, నీటుగాను వుండండి

Sri Lakshmi Ads

యు. పి. కాంగ్రెస్‌లో ముఠా తగాదాలు

శ్రీయుతులు నెహ్రూ, సంజీవయ్యలతో ముఖ్యమంత్రి గుప్తా సమాలోచన

న్యూఢిల్లీ, జులై 13: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా ఇవాళ అర్థరాత్రి ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్యను కలుసుకుని రాష్ట్ర కాంగ్రెస్‌లోని పరిస్థితులు వివరించారు.

అంతకుముందు, ప్రదేశ్ కాంగ్రెస్‌కు నలుగురు మరో ఇద్దరు సభ్యులు, గోవిందసాహూ, బహుగుణ—కాంగ్రెస్ అధ్యక్షునితో మాట్లాడారు.

క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించారన్న ఆరోపణపై ఐదుమంది కాంగ్రెస్ సభ్యులను యు పి. కాంగ్రెస్ కార్యవర్గం అరెస్టుచేసి కాంగ్రెస్‌నుండి బహిష్కరించిందనీ, ఆ కార్యవర్గ సమావేశ వివరాలు సేకరిస్తున్నానని శ్రీ సంజీవయ్య పి టి.ఐ. విలేకరితో చెప్పారు.

జూన్ 8 న కార్యవర్గ సమావేశం జరిగింది. తమవాళ్ళందరినీ వెళ్ళగొట్టి కార్యవర్గం తన మెజారిటీ తగ్గిస్తున్నారంటూ, ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా ఫిర్యాదుచేసినట్లు తెలిసింది.

ఇవాళ ప్రధానమంత్రితోనూ, సంజీవయ్యతోనూ, ఏయే విషయాలు మాట్లాడింది శ్రీ గుప్తా చెప్పలేదు ఆయన లేపు లక్నో వెడుతున్నారు.

యు. పి. ముఖ్యమంత్రిపై అవిశ్వాస ప్రతిపాదన

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని వ్యాఖ్యానం

డెహ్రాడూన్, జులై 13: "ముఖ్యమంత్రి సి. బి. గుప్తాపై విశ్వాసం లేదా అవిశ్వాసం ప్రకటించడానికి ప్రదేశ్‌కాంగ్రెస్ తగినచోటు కాదు. ఈ పని శాసనసభాకాంగ్రెస్‌పార్టీలో గాని, కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డులోగాని జరగాలి" అని ప్రదేశ్‌కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ అతర్ మహమ్మద్ ఖాన్ అన్నారు.

శ్రీ ఖాన్ విన్న రాత్రి ఇక్కడ పత్రికా రిపోర్టరులతో మాట్లాడుతూ శ్రీ సి. బి. గుప్తాపేర ప్రకటనల సంగతి ప్రస్తావించారు. "కాంగ్రెస్‌సంస్థలో వాతావరణం బలంగురించి పిరోజాకారోజా లేవిపోని గొడవ జరుగుతోంది. కాంగ్రెస్‌సంస్థలో నాపట్ల విశ్వాసం ఉన్నదీ లేనిదీ ఓటింగు ద్వారా తేల్చుకుని గొడవను అంతంచేయడం మేలు"అని శ్రీ సి. బి. గుప్త తన ప్రకటనలో అన్నారు. ఈ ప్రకటనలకు శ్రీ ఖాన్ సమాధానమిస్తూ "గుప్తాపై విశ్వాసము, లేదా అవిశ్వాసము ప్రకటించాలన్న సంగతి నేను ప్రదేశ్‌కాంగ్రెస్‌లో ఎత్తదలచలేదు. అక్కడ ఇందుకు ఆస్కారంలేదు. గుప్తా పట్ల అసంతృప్తి చెందినవారు, శాసనసభా కాంగ్రెస్‌పార్టీలోగాని పార్లమెంటరీబోర్డులో గాని బలాబలాలు తేల్చుకోవచ్చు' నామటుకు మేము ప్రదేశ్‌కాంగ్రెస్‌లో వాపట్ల విశ్వాసం వుందోలేదో తెల్చుకోదలచలేదు.కాని బలవంతాన అటువంటి పరిస్థితి తెచ్చిపెట్టారు. మేము జరిగి రిపోర్టు మేరకు, రాష్ట్రసంతలో జరిగిన పరిణామాలకు సంతకాలు సేకరిస్తున్నట్లు అనేకాంశం వార్తలు పొక్కాయి. ఆ వార్తలన్నీ ధృవపడ్డాయి. ఎంతకాలుపెట్టవలసిందిగామను ఎలా బలవంతపెడుతున్నారో తెలుపుతూ ప్రదేశ్‌కాంగ్రెస్‌సభ్యులు కొందరు వ్రాసిన ఉత్తరాలు నావద్ద ఉన్నాయి. అవన్నీ అబద్ధాలని చెప్పి లాభంలేదు" అని ఖాన్ అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వర్గరాజకీయా లెలా ఉన్నాయి ముఖ్యమంత్రి గుప్తాపరివారవర్గాన్ని బలపరుస్తున్నారా? అని అడగ్గా "గుప్తా ప్రకటనలనుబట్టి ఆయన వర్గంతో చేరి దాన్ని బలపరుస్తున్నట్లు అచ్చితంగా తెలుస్తూనే ఉంది" అని ఖాన్ జవాబిచ్చారు.

ప్రదేశ్‌కాంగ్రెస్ ఎన్నికల సంగతి అడగ్గా "అంతా బాధాకరంగా ఉంది"అన్నారు

"నన్ను కార్యకర్తలు, సంస్థవట్ల భక్తివిశ్వాసాలున్నా, వర్గాలవట్ల మమకారం పెంచుకున్నట్లు చెప్పారు.

సంతకాల సేకరిస్తున్న కాంగ్రెస్‌వారి కోరికపై తను ఏర్పాటుచేయదలచిన ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశంగురించి అడగ్గా, జులై 15కల్లా ఒక నిర్ణయానికి వస్తానన్నారు.

ఆహారధాన్యాల కంట్రోలు

అనీతికి దారితీస్తుందని శ్రీ కృష్ణప్ప ఆందోళన

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జులై 13: ఆహారధాన్యాల కంట్రోలు భారీఎత్తున అనీతికి దారితీస్తుందని మైసూరు రివెన్యూమంత్రి ఎం. వి. కృష్ణప్ప విన్న ఇక్కడ చెప్పారు

అవసరమైతే ఆహారధాన్యాలపై కంట్రోలు విధించబడవచ్చునని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇటీవలచేసిన ప్రకటనకు ఆందోళనను నెలబుచ్చుతూ శ్రీ కృష్ణప్ప ఇంకా యిలా అన్నారు. శ్రీ పాటిల్ ఇలా భయపెట్టడముకూడా ప్రజలను చిక్కులపాలు చేస్తుంది. ఆహారధాన్యాలకంట్రోలు వల్ల ఉత్పత్తిదారుకు గాని, వినియోగదారుకు గాని ప్రయోజనముండదు. ఈ రెండురకాల ప్రజల మధ్యవుండే దళారీలకు, సాంఘిక వ్యతిరేకశక్తులకు అది లాభదాయకము భారత్‌లో 'కంట్రోలు' విజయవంతమైనదు"

బ్రిటిష్ గయానాలో జాతివిద్వేష ఘర్షణలు

12రోజుల్లో 4రుభారతీయులు 7 గురు నీగ్రోల మృతి

జార్జిటౌన్, జులై 13: భారతీయులకు నీగ్రోలకుమధ్య వ్రజ్వరిల్లిన జాతివిద్వేష సంఘర్షణలలో గత 12 రోజుల్లోను నలుగురు భారతీయులు, ఏడుగురు నీగ్రోలు మరణించినట్లు పోలీసువర్గాలవారు నన్న వెల్లడించారు. ఈ అల్లర్లలో వందలాది భారతీయులు, నీగ్రోలు గాయపడ్డారు.



గంగోత్రి ప్రాంతంలో "శిఖరాలన్" పర్వత శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన పరిభ్రమణ్ పర్వతారోహక బృంద సభ్యులు ఈ నెల 11 న ప్రధాని నెహ్రూను కలుసుకున్నప్పటి చిత్రం. ఇందులోని ఏ గురు అమ్మాయిలు కాలేజి విద్యార్థినులు. ప్రధానికి కుడివైపున వున్నవారు బృంద నాయకుడు శ్రీ ధ్రువకుమార్.

ఈ నెల 11 న మద్రాసులో జరిగిన ఫిలిం సంప్రతింపుల సంఘం ద్వితీయ సమావేశానికి కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖలమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

పరిశ్రమలలో శాంతి రక్షణకు శాశ్వత స్థాయీసంఘ నిర్మాణం

ఢిల్లీ కార్మిక మహాసభలో నిర్ణయం: ధరలు అదుపులోకి రాకపోతే కంట్రోళ్లు తప్పవని వర్తకులకు నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 13: పనివారల యజమానుల కోర్కెలను పరిశీలించేందుకు, ధరవరల ప్రమాణాన్ని ఒక కంట కనిపెట్టేందుకు, ఉత్పత్తి సమన్వయలుచూచేందుకు, దేశమంతటా పారిశ్రామికరంగంలో శాంతిని కాపాడేందుకు శాశ్వత ప్రాతిపదికపై ఒక కార్యాచరణ స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు భారత కార్మిక మహాసభలో నేడు తీర్మానించారు:

కార్మికుల, యజమానుల, ప్రభుత్వంయొక్క ప్రతినిధులు వుండగల ఈసమావేశానికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. కార్మికసంస్థలవారితోను, యజమానులతోను సంప్రతించినమీదట సంఘంలోని ఇతర సభ్యులపేర్లు ప్రకటిస్తారు.

నేటి సమావేశంలో అధ్యక్ష స్థానంనుంచి శ్రీ నందా ప్రసంగిస్తూ పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని ఆమోదించినవన్నాలలో ఏదీ దానిని అతిక్రమించకుండా స్థాయీసంఘం చూస్తుందని, తీర్మానం ఆమలు పరచాలని సూచిస్తుందని, పారిశ్రామికరంగంలో క్రమశిక్షణ సూత్రాలనికూడా తయారుచేస్తుందని అన్నారు.

నిర్బంధపు ఆదాయపన్నుకం అమలులో ఏవైనా చిక్కులుంటే, అవి పారిశ్రామికశాంతితీర్మానం పరిధిలోకి రాకపోయినప్పటికీ స్థాయీసంఘం వాటిని గురించి విచారిస్తుందని అన్నారు. ప్రభుత్వానికది సిఫారసులు చెయ్యడానికి ఎట్టి ఆంక్షలు లేవన్నారు

కంట్రోళ్లు, రేషనింగ్

నిత్యజీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను వర్తకులు తమంతతాముగా అదుపులో పెట్టకపోతే కఠినాతికఠినమైన కంట్రోలువద్దతులలో ఆహారధాన్యాల పంపిణీకి నిర్బంధం జరగగలదని హెచ్చరించారు. ఇక కంట్రోల్సు, రేషనింగ్ విధించడమంటూ జరిగిందీఅంటే అతి సమర్థంగా అనేకమైన కట్టుదిట్టాలతో కఠినంగా అమలుపరచక తప్పదనిగూడా వర్తకులు గ్రహించదగునన్నారు.

కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కొందరోజులక్రితం ఇట్టి హెచ్చరికచేసి వుండడం గమనార్హం.

నిర్బంధపు ఆదాయపన్నుని శ్రీ నందా బలపరుస్తూ కార్మికులు, యజమానులు దానిని క్రమప్రకారంగా అమలు పరచాలన్నారు.

"కార్మికులు ఒక్కరోజు జీతపు వాటాను దానమిచ్చి, దేశరక్షణ నిధికి పెట్టగలరని నాకు శాంతితీర్మానం చేస్తున్నారు. నిర్బంధపు ఆదాయపన్నుకం దీనినిమించి ఏమీ చెయ్యలేదు" అని శ్రీ నందా వక్కాణించారు.

ఆహార ధాన్యాలు, చక్కెర, బెల్లం ధరలు ఇతర నిత్య జీవితావసర వస్తువులధరలు పెరిగిపోవడంపట్ల శ్రీ నందా ఆందోళన వ్యక్తపరిచారు. వర్తకులు వాగ్దానభంగాన్ని నిరసించారు. కొన్ని కంట్రోల్స్ అవసరమూ, అవి నిర్బంధమూ కావచ్చునని హెచ్చు కంట్రోళ్ళు వాంఛనీయం కాదన్నారు.

ధరలు పెరిగి పోతున్నందున దేశమంతటా వినియోగ దార్ల సహకార సంఘాలు నెలకొల్పి నిత్యజీవితావసర వస్తువులను వాటి ద్వారా సప్లయి చెయ్యవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాలు, యజమానులు అధికప్రాధాన్యమివ్వాలని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమస్త సహాయం చెయ్యాలని శ్రీ నందా అన్నారు.

పారిశ్రామికశాంతి తీర్మానం ఆమోదించబడిన తదుపరి నాలుగు నెలలు (1962 నవంబర్‌నుంచి 1963 ఫిబ్రవరివరకు) భారత పారిశ్రామిక చరిత్రలో అనద్భుతమైన శాంతి నాలుగని కీర్తించారు.

ఫ్యాక్టరీలలో 800 సామర్థ్య సాధన సంఘాలు పనిచేస్తున్నవని, ఏమైనాగ్రీతం సంవత్సరమంత సహకారం ఈ యేడు లేకపోవడం విచారకరమన్నారు. ఇటీవల వివాదాలు పెరిగినవని, సమస్యల నిబిడీకృతకూడా పెరిగినదన్నారు. పరస్పరం సంప్రదించి, వివాదాలు పరిష్కరించుకోని, ఉత్పత్తిని వృద్ధిచేసి, జాతీయ ఆర్థిక వ్యవస్థ కు సమకూర్చవలసిందని కార్మికులకు, యజమానులకు విజ్ఞప్తి చేశారు.

వాగ్దాన భంగం

వాసవాదా విమర్శ

న్యూఢిల్లీ, జులై 13: నేడిక్కడ భారత కార్మిక మహాసభలో కేంద్రకార్మికశాఖా మంత్రి శ్రీ నందా అధ్యక్షోపన్యాసమిచ్చిన మీదట, ఎడిండా అమలుపరచి కార్యక్రమం కొనసాగించినప్పుడు, పారిశ్రామిక శాంతి తీర్మానం అమలను సమీక్షించారు.

కార్మికుల పక్షాన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసునాయకుడు శ్రీ ఎస్.ఆర్. వాసవాదా మాట్లాడుతూ ప్రభుత్వ పనివారలు సమ్మెజరిపినప్పుడుకార్మికులకుయిచ్చిన సహాయమును ప్రభుత్వం అమలుపరచలేదన్నారు.

అన్ని వివాదాలను పరిష్కర్త ద్వారా తేల్చివేయగలమని ప్రధాని, ఆయన మంత్రివర్గంలోని ఇతర ప్రముఖ సభ్యులు చేసిన వాగ్దానం అమలు కానేలేదన్నారు.

నిర్బంధపు ఆదాయపన్నుకాన్ని శ్రీ వాసవాదా హర్షించారు. మాతృదేశ రక్షణకు కార్మికులు ఉడుతా భక్తిపాటు పడేందుకు ఈ పథకం అవకాశం కలిగించిందన్నారు.

డాంగే ఖండన

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నిర్బంధ ఆదాయపథకాన్ని వ్యతిరేకిస్తూ కార్మికుల ఆర్థిక శక్తి, ఆదాయ పెండివేశారని, దీనికి సమర్థించేందుకు ఏమీ మిగులేదని అన్నారు.

ధరవరలను నూటికి 20 వంతులు తగ్గిస్తే తప్ప, లేదా కార్మికుల వేతనాలు నూటికి 25 వంతులు పెంచితే తప్ప ఈ పథకానికి కార్మికులు నిధి సమకూర్చడం సంభవం కాదని సూచించారు.

ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణలో దుబారా తగ్గించకపోవడాన్ని ఆయన ఖండించారు.

ఈ పథకం కంటె బ్యాంకులను, విదేశ వాణిజ్యాన్ని, చమురు పరిశ్రమలను జాతీయం చెయ్యడంద్వారా ప్రభుత్వానికి ఎక్కువమొత్తం లభించగలదన్నారు.

భారత యజమానుల సమ్మేళన తంపున శ్రీ నావల్ హెచ్. లాలా మాట్లాడుతూ కార్మిక సంఘాలలో స్వార్థులు పారిశ్రామికోత్పత్తికి చేటు తెస్తున్నవన్నారు.

హెచ్చు వేతనాలకై వేతన నిర్ణాయక సంఘాలను అరికట్టక ఉత్పత్తి వృద్ధి చేయడంద్వారా అధికాదాయం సంపాదించుకోవలసి వచ్చి కార్మికులకు సహాయపడుతుంది.

కార్మిక మంత్రి శ్రీ నందా అధ్యక్షోపన్యాసమిచ్చిన మీదట, ఎడిండా అమలుపరచి కార్యక్రమం కొనసాగించినప్పుడు, పారిశ్రామిక శాంతి తీర్మానం అమలను సమీక్షించారు.

పంజాబ్ ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు

రాష్ట్రపతికి ప్రతిపక్షాల విజ్ఞాపన

న్యూఢిల్లీ, జులై 14: పంజాబ్‌లోని వివిధ ప్రతిపక్షాలప్రతినిధులు 25 మంది తోకూడిన ప్రతినిధివర్గం గత సాయంత్రం భారత రాష్ట్రపతి డా॥ ఎస్ రాధాకృష్ణన్‌ను కలుసుకొని, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై అవినీతి, దుష్పరిపాలనములను అరోపిస్తూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది.

ఈ ప్రతినిధివర్గానికి పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ జనరల్ ఉపాధ్యక్షుడు శ్రీ చౌదరి దేవిలాల్ నాయకత్వం వహించారు. అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్, శ్రీ అబ్దుల్ ఘనీదార్ (ఇండిపెండెంట్), గార్లు జనసంఘ, స్వతంత్రపార్టీ, రిపబ్లికన్‌పార్టీ, హరియానా లోక్ సమితి సోషలిస్టుపార్టీల ప్రతినిధులు ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు.

ముఖ్యమంత్రి కావడానికి ముందు శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు, ఆయన కుటుంబానికి కొద్దిపాటి ఆస్తివుండేదని, ఇప్పుడు ఆయన కుమారుడు శ్రీ సురేందర్ సింగ్ కైరాన్ లక్ష్యాధికారి అయినారని విజ్ఞాపన పత్రంలో ఆరోపించబడినది. ప్రధానినెహ్రూ శ్రీ కైరాన్‌కు పాక్షికంగా వుంటున్నారని, కైరాన్‌పై చేయబడిన ఆరోపణలను విచారించేందుకు సుప్రీంకోర్టు జడ్జిని ఎయిమించాలనీ విజ్ఞాపనలో కోరడమైనది. శ్రీ కైరాన్ కొడుకు ఆస్తులు జాబితాను కూడా ప్రతినిధివర్గం పౌరు రాష్ట్రపతికి సమర్పించారు.

విమర్శకు గురికారాదనుకుంటే నెహ్రూ చేయాల్సిన పనులు

—లోహియా హెచ్చరిక

అలహాబాదు, జులై 13: భవిష్యత్తులో ప్రధాని విమర్శలకు గురికాకుండా ఉండాలంటే ఈ దిగువ షరతులలో కనీసం రెండింటినైనా నెరవేర్చాలని సోషలిస్టు నాయకుడు, డా. రామమనోహర్ లోహియా నేడిచట బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పడవేశారు.

అవి (1) దేశప్రజల జీవితంలో ఇంగ్లీషు వాడకాన్ని నిషేధించటం (2) 6½ ఎకరాగరిష్ఠపరిమితికి లక్కువగా భూము న్నవారికి ఎన్ను మినహాయించటం (3) ధరల పెరుగుదలను అరికట్టటం (4) మంత్రుల బంధువులు వ్యాపారాలను వెనకొట్టి లాభాలు తీస్తున్నవిషయాలను పరిశీలించటం. ధనికులు, పేదల ఆదాయాలమధ్య వ్యత్యాసాలను తొలగించాలి ఎంత ధనికుడైనా లీడవాని ఆదాయానికి 10 రెట్లకు మించి గడించకుండా చూడాలని వారు సూచించారు.

కాంగ్రెసుప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం

ప్రతిపక్షాలకు లోహియా విజ్ఞప్తి

అలహాబాదు, జులై 13: కాంగ్రెసు ప్రభుత్వవిధానాలు విఫలమయ్యాయని తాము భావిస్తున్నామని అందువల్ల ప్రతిపక్షాలన్నీ పార్లమెంటులో ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని లేవదీయాలని సోషలిస్టు నాయకుడు, డా. రామ మనోహర్ లోహియా పత్రికా గోష్ఠిలో సూచించారు.

ప్రధాని తమవద్దకు రాజీనామాయిచ్చి తిరిగి ఎన్నికకు నిలబడాలని వారు పునరుద్ఘాటించారు.

నియంతృత్వం, పెట్టుబడిదారీ తనాలకు విరోధించటానికి పాటుపడుతున్నది ఒక్కసోషలిస్టు పక్షమేనని వారు తెల్పారు.

భారత తటస్థవిధానం ప్రమాదకరమైనది. ఫలితంలేనిది అని వారు విమర్శించారు. భారతదేశం పగం అట్లాంటిక్ కూటమితో సగం సోవియట్ కూటమితో మైత్రి నెరుపుకున్నదని ఈ పద్ధతి ద్వారా భారత్ తటస్థదేశంగా నిలబడగలదని శ్రీనెహ్రూ అభిప్రాయపడ్డారని వారన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ వారు ప్రభుత్వం, కంపెనీలు ప్రజలను దోచుకుంటున్న ఇద్దరు దొంగలని ఆరోపించారు.

ఈ ప్రకటనను వారు పత్రికా ప్రతినిధులకు పంచిపెట్టారు. సాంఘిక ఆర్థిక విప్లవాన్ని తీసుకరాదలచిన ఆసియా, ఆఫ్రికా రాజ్యాల జాతీయ సోషలిస్టుపక్షాలు ఏడుబిగించి పనిచేయాలని ప్రకటన కోరింది. అటుపైన ఈ పక్షాలు దారిద్ర్య నివారణను కోరిరష్యా, అమెరికాల మధ్య సామరస్యాన్ని పెంపొందించటానికి కృషి చేయాలని కూడా కోరింది.

రిష్యా చైనా తగాదా విషయమై ప్రస్తావిస్తూ వారు ఉభయదేశాలను విమర్శించారు.

శివరావుపేట స్టేషన్ పేరు మార్పు

మద్రాస్, జులై 13: భీమవరం-గుడివాడ శాఖలో శివరావుపేట స్టేషన్ పేరును ఎగస్టు 1 తేదీనుండి 'భీమవరం టౌన్' అని మారుస్తున్నట్లు దక్షిణ రైల్వే ప్రకటన తెలుపుతోంది. అదే తేదీనుండి నంగల్లట్-ఆర్కోణం శాఖలో కంజీవరం స్టేషన్ పేరును 'కాంచీపురం' అని మారుస్తున్నారు.

మేలిరకం రాగుల ఉత్పత్తి పరిశోధన

రు 6 లక్షల పథకం మంజూరు

బెంగుళూరు, జులై 13: రాష్ట్రంలోను, ఇతర రాష్ట్రాలలోను పండించే వివిధరకాల రాగులను సేకరించేందుకు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పండించబడే వివిధరకాల రాగి పంటలను సర్వే చేసేందుకుగాను రు 6 లక్షల ఖర్చుతోగూడిన ఒక 'పరిశోధనాపథకాన్ని' మైసూరుప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయకేంద్రాల కృషి ఫలితంగా గూడురకాల మేలిరకం రాగులు ఉత్పత్తి చేయబడినవి. ఈ మేలిరకం రాగులు ఎకరానికి 1500 పౌండులు పండుతాయి. ఇటీవల ఎకరానికి 2 వేల పౌండులిచ్చే మేలిరకం రాగివిత్తనాలు కూడా ఉత్పత్తి చేయబడినవి.



బ్రహ్మపుత్రా నది కిరువైపక్కలనున్న అమిన్‌గాంపాండు పట్టణాలను కలుపుటకు కొత్తగా వేయబడిన వంతెనమీదుగా గూడ్సు స్టీమింజరు బండ్లు చెవులు, మడియలు పడేట్టు శబ్దం చేసుకుంటూ రాత్రింబవళ్ళు ప్రయాణం చేస్తున్నవి. భారతీయులవల్ల సంపూర్ణముగ రూపొందిన చేయబడిన సరైఘాట్ వంతెనకు 7వ జూన్ 1963న ప్రధాన మంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం జరపటంతో, 1910వ సంవత్సరంలో ప్రప్రథమంగా తలపెట్టిన ప్రణాళిక సఫలత చెందటం జరిగింది.

నవంబరు 1958లో దని ప్రారంభింపబడి, 10.8 కోట్ల రూపాయల ఖర్చుతో సుమారు నాలుగు సంవత్సరాలపాటు ఎడతెగని కృషితో కట్టబడి తెగి పారు బ్రహ్మాండమైన నదిమీద వంతెన వేయ పాత్రమైనది.

31వ అక్టోబరు 1962న ప్రథమంగా గూడ్సుబండి ఈ వంతెనమీద పోవటం భారతదేశపు ఈశాన్య ప్రాంతంలో శీఘ్రగతి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వంపదకు నాంది అన్నమాట. అస్సాంలోని పేయాకు తోటలను, మానె గనులను దేశపు తదితర ప్రాంతాలలో కలిపే రోడ్డుతో కూడిన రైలుదారి ప్రథమంగా దీనివల్ల ఏర్పడ్డది.

పైన రోడ్డు, క్రింద రైలుదారి కలిగిన ఈ రెండంతస్తుల వంతెన 10 అడుగులు కలిగి వున్నది. దీని కట్టుబడిలో 42 లక్షల మన అడుగుల కాంక్రీటు, 40,000 టన్నుల సిమెంటు, 14,000 టన్నుల ఉక్కు ఉపయోగింపబడినవి. ఈ వంతెనకు వేయబడిన ఇనప దూలాలకు 11,000 టన్నుల ముఖ్యమగు మైల్డు అండ్ హై టెన్‌సైల్ ఉక్కు వాడబడింది. అందులో నూటికి 60 పాళ్ళు జంషెడ్పూర్‌లోని ఉక్కు కర్మాగారం సరవరా చేసింది. దేశపేపకు టాటా స్టీల్ ఉపకరించటంలో ఇది మరొక నిదర్శనం.

జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వండి

టాటా స్టీల్

The Tata Iron and Steel Company Limited

TATIN 18 A

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, a The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad Phone: Madras 22244 & 21747 . Hyderabad42703.

అనాసిన్

జలబులకు, జ్వరమునకు

చాలా మంచిది

అనాసిన్ నొప్పిని నివారించును.జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును

అనాసిన్ సురక్షితమైన వైద్యుని బొపరయోగము వంటిది. వీటిలో వైద్య శాస్త్రీయంగా ఆమోదించబడిన ఓషధి పదార్థముల కూడిక వున్నది. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి వాపుల నొప్పులను పూర్తిగాను,అతిక్రమంగానునివారించును.

అనాసిన్ చాలా మంచిది ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

2 బిళ్లలు 18 న.పై మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO LTD T. 39 TEL